## ఇల్లు కూలి మహిళ మృతి



యాదమరి, మే 17 ప్రభాతవార్త: యాదమరి మండలంలో ప్రమాదవశాత్తు ఇల్లు కూలి మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. యాదమరి మండలం మాధవరం రెవెన్యూ పంచాయతీ మజార సిఎం కండ్రిగ గ్రామంలో పాడుపడిన ఇంట్లో జయమ్మ(80) నివాసం వుంటుంది. ఆ ఇల్లు మరమ్మత్తు చేసి చాలా రోజులు కావడంతో ఇంటి గోడలు చెదలు పట్టుకుని వున్నాయి. ఈ క్రమంలో జయమ్మ ఆ ఇంట్లోనే నివాసం వుండటంతో ఆదివారం వున్నట్లుండి ఇల్లు కూలి ఆమెపై పడటంతో ఆమె మృతి చెందింది. రెవెన్యూ సిబ్బంది తహసిల్దారు పార్ధసారధికి సమాచారం అందించడంతో ఆయన హుటాహుటిన సంఘటనా స్థలంకు వెళ్ళి కూలిన ఇంటిని పరిశీలించారు. తహసిల్దారు మాట్లాడుతూ మృతి చెందిన జయమ్మ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపుతానన్నారు.


# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026


## రాష్ట్రంలో ఫోరెన్సిక్ విభాగం బలోపేతం

### రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత



కాణిపాకం, మే 17 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఫోరెన్సిక్ విభాగంను బలోపేతం చేసినట్లు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల సంఘటనల్లో నిందితులను 24 గంటల నుండి 48 గంటల్లోపు అరెస్టు చేస్తున్నట్లు మంత్రి వంగలపూడి అన్నారు. ఆదివారం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా నిందితులకు త్వరితగతిన తగిన శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలో ఫోరెన్సిక్ విభాగంను బలోపేతం చేసినట్లు మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే ఫోరెన్సిక్ విభాగం సిబ్బంది సంఘటనా స్థలం చేరుకుని ఆధునాతన పద్ధతుల్లో ఆధారాలు సేకరించడం, సేకరించిన ఆధారాలను కోర్టుల్లో సమర్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఫోక్సో కేసుల్లో నిందితులకు 3, 4 నెలల్లోపే శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఇందుకు ప్రజలు కూడా పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకోవడం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు. కాణిపాకంలో ఫ్లై ఓవర్ ఏర్పాటు చేయడంతో పాటు టిటిడి అందిస్తున్న రూ.25 కోట్లతో కళ్యాణ మండపాల నిర్మాణం, రూ.15 కోట్ల దేవస్థానం నిధులతో వంద గదుల సత్రం నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి భక్తులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**గణనాథుడి సేవలో...**

రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని ఆదివారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అతిథి గృహం వద్ద ఎస్పీ తుషార్ డూడి, ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకున్న మంత్రికి దేవస్థానం ఛైర్మన్ మణినాయుడు, ఇఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారికి వేద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేయగా ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఛైర్మన్ మణినాయుడు, ఇఓ పెంచల కిషోర్‌లు స్వామి వారి శేషవస్త్రాలు, ప్రసాదాలు, స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ రాజశేఖర్‌బాబు, డిఎస్పీ వెంకటనారాయణ, ఎఇఓ ధనపాల్, చిత్తూరు రూరల్ వెస్ట్ సిఐ శ్రీధర్‌నాయుడు, ఐరాల మండల తెలుగుదేశం అధ్యక్షులు హరిబాబునాయుడు, పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు టిడిపి పదవులు ఉలక్కేనా?!



### -బాబు నామజపానికి పదవులు ఇస్తారా!!

ప్రభాతవార్త- తిరుపతి: టిడిపి జోనల్ సమన్వయ కర్త నియామకం పట్ల తిరుపతి, చిత్తూరు, రాజంపేట పార్లమెంటు పరిధిలోని టిడిపి కార్యకర్తలు తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు నియోజక వర్గాల జోనల్ కోఆర్డినేటర్లను నియమించారు. ఇందులో తిరుపతి, చిత్తూరు, రాజంపేట కలిసిన జోన్ 4 సమన్వయ కర్తగా ఒంగోలుకు చెందిన దామచర్ల సత్యను నియమించారు. బలమైన వైసిపి నేతలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాల ప్రభావం ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతానికి సమర్థుడైన సమన్వయ కర్త కావాలంటున్నారు..రామాయణంలో భరతుడు అన్న రాముడి పేరు మీద పాలన చేసినట్టు, చంద్రబాబు నామజపం చేసి తిరిగే వారు ఇక్కడ పార్టీని పటిష్ఠ పరచడం కష్టం అంటున్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో ఉద్యమ నేత భూమన కరుణాకర్ రెడ్డి, చిత్తూరు పరిధిలో ఫైర్ బ్రాండ్ రోజా రెడ్డి, రాజంపేట పరిధిలో తిరుగులేని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసిపికి అండగా ఉన్నారు. మూడు లోక్ సభ నియోజక వర్గాలలో వైసిపికి చెందిన ఎం. గురుమూర్తి ,రాజంపేటలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గెలిచారు. చిత్తూరు నుండి టిడిపి ఎంపి దగ్గుమల్ల ప్రసాద రావు ప్రాతినిధ్యం. ఈ నేపద్యంలో ఇక్కడ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బలమైన నేతను పార్టీ సమన్వయ కర్తగా నియమిస్తే మంచిదని అంటున్నారు. జోన్4 లో పరిధిలో కుప్పం నుండి సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఆయన స్థానిక పార్టీ వ్యవహారాలపై దృష్టి సారించడం కష్టం అంటున్నారు. ఇప్పటికే చిత్తూరు జిల్లాలో పార్టీ బలహీనంగా ఉందంటున్నారు. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి విమర్శలు, ధర్నాలు, ఊరేగింపులతో ఊదర గొడుతున్నారు. రోజా నిత్యం సంచలన వ్యాఖ్యలు చేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతోంది. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత జోన్ 4 పరిధిలోని రెడ్లు, ఎస్సీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, కమ్మ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులను పక్కన పెట్టారని ఆవేదన చెందుతున్నారు. చిత్తూరు జిల్లా ఇంచార్జిగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని నియమించినా అనుకున్న రీతిలో పనిచేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఒకరిద్దరు మంత్రి పదవులు ఆశించి విఫలమ య్యారు. పెద్దిరెడ్డి, రోజా ఇతర నేతలపై ఘాటైన విమర్శలు చేస్తున్న డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డితోబాటుతిరుపతిలో స్థానికంగా బలమైన పునాది ఉన్న సూరా సుధాకర్ రెడ్డి, మబ్బు దేవనారాయణ రెడ్డి ,వి.పుష్పావతియాదవ్‌లను ఉన్న పదవులనుంచి తప్పించారు. చిత్తూరులో మాజీ ఎమ్మెల్యే సి కె బాబుకు ఎలాంటి పదవి ఇవ్వలేదు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ అధికార ప్రతినిధులు సురేంద్ర కుమార్, సప్తగిరి ప్రసాద్, గౌనివాని శ్రీనివాసులు తదితరులకు ఉన్న పదవులు పీకేశారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బాగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

# పిఆర్‌ఓ కార్యాలయం పక్కన మరుగుదొడ్లు

### అసలే ఇరుకు సందు: పక్కనే చెప్పుల స్టాండ్ - మురుగునీరు తొక్కుకుంటూ భక్తుల అవస్థలు!



సిఆర్‌ఓ కార్యాలయం పక్కన చెప్పుల స్టాండ్లు

శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త: భక్తుల సౌకర్యార్థం పేరుతో శ్రీకాళహస్తీశ్వరాలయ ఇంజనీరింగ్ విభాగం చేపడుతున్న పలు పనులు విమర్శలకు అవకాశం కల్పిస్తుంది. భక్తుల సౌకర్యార్థం సిఆర్‌ఓ కార్యాలయం నాలుగోగేటు పక్కన ఏర్పాటు చేసారు. మంచిదే దాని పక్కనే నాలుగో గేటు పక్కన మంచినీటి సదుపాయం కల్పించారు. ఇది మరీ మంచిది. ఎందుకంటే భక్తులదాహార్ని తీర్చటానికి స్వచ్ఛంద సేవా సంస్థలను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి భాగస్వాముల్ని చేస్తున్నారు. భక్తుల నుంచి ప్రశంసలందుకుంటున్నారు. అయితే మొదటి నిర్ణయాలు చక్కగా ఉంటున్నాయి. సిఆర్‌ఓ కార్యాలయం పక్కనే ద్విచక్రవాహనాల పార్కింగ్ ఉంది. దీని పక్కన సన్నగా దారి ఆలయానికి వెళ్ళటానికి ఏర్పాటు చేసారు. అసలే ఇరుకు దారి నడచి వెళ్ళటానికి అనుకూలంగా ఉంది. అయితే సిఆర్‌ఓ కార్యాలయం నుంచి బయటకు వచ్చి మళ్ళీ నాల్గవ గేటు నుంచి వెళ్ళటానికి బదులు సిఆర్‌ఓ కార్యాలయం పక్కన(తూర్పున) దారి ఏర్పాటు చేయటంతో ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేసిన వారు. సిఆర్‌ఓ కార్యాలయంలో లెటర్‌లు పొందిన వారు ఈ దారిన వెళ్ళటానికి అనుకూలంగా ఉంది.

**అక్కడే మరుగుదొడ్లు : రెండు వైపులా చెప్పుల స్టాండ్లు!**

అయితే ఎవరి ప్రణాళికో ఏమో కాని ఇక్కడ మరుగుదొడ్లను ఏర్పాటు చేసారు. ఇది కూడా మంచిదే.కానీ దాని నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది.ఈ మరుగుదొడ్ల నీరు బయటకు వస్తుంది. ఈ నీటిని తొక్కుకుంటూ స్వామి అమ్మవార్ల దర్శనాలకు వెళ్ళాలి. పూర్వం కంచుగడప వద్ద భక్తుల కాళ్ళను శుభ్రం చేయటానికి స్ప్రింకర్లతో నీటిని విడుదల చేసే వారు. నేడు పరిస్థితులు మారాయి. మరుగుదొడ్ల నీటిని తొక్కుకుంటూ ఆలయ దర్శనానికి వెళ్ళాలి. మధ్యలో ఎక్కడా కాళ్ళు శుభ్రం చేసుకునే వీలు లేదు.మరుగుదొడ్లు ఏర్పాటు చేసినపుడు అక్కడ పర్యవేక్షణ ఉండాలి కాదా? ఆ నీరు బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలి కదా? అలాంటి ఏర్పాట్లు ఏమీ ఉండవు. అసలే ఇరుకు సందు, దాని పక్కన మరుగుదొడ్లు ఇవి చాలక కొత్తగా ఇక్కడ ఇటు అటు చెప్పుల స్టాండ్‌లను ఏర్పాటు చేసారు. దాంతో ఓ వైపు మరుగుదొడ్ల నీరు మరో వైపు పాదరక్షలను తాకుకుంటూ లోపలకు వెళ్ళాల్సి వస్తుంది. దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎందుకు ఇలాంటి నిర్ణయాలతో అభాసుపాలౌతున్నారనే చర్చ చోటు చేసుకుంది.

# వన్యప్రాణులు ఊర్లల్లోకి.. అటవీ శాఖ అధికారులు ఇళ్లల్లోకి

### ప్రాణభయంతో భీతిల్లుతున్న పల్లె ప్రజలు
### అడవి పందుల దాడుల్లో ముగ్గురికి గాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యం

రైల్వేకోడూర్, ఓబులవారిపల్లి, మే 17 ప్రభాతవార్త: అడవుల్లో నివసించాల్సిన వన్యప్రాణులు ఊర్లలో సంచరించడం, జనాలపై దాడి చేయడం రైల్వే కోడూర్ నియోజకవర్గంలో సహజంగా మారిపోయింది. వీటి పట్ల చర్యలు తీసుకొని అడవుల్లో నివసించే వణ్య ప్రాణులను సంరక్షించాల్సిన అటవీ శాఖ అధికారులు ఇల్లు వదిలి వెళ్ళకుండా ఇళ్ళకే పరిమితం అయిపోయారు. దీంతో అడవి సమీపాన ఉన్న గ్రామాలలోని పిల్లలు ప్రజలపై ఎలుగు బంట్లు,ఏనుగులు, అడవి పందులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచి ప్రాణాలు తీసిన సంఘటనలు కూడా లేకపోలేదు.ఆదివారం జీ.వీ.పురం ఎస్సీ కాలనీలోకి అడవి పందుల మూక సంచరించి వీధుల్లో ఉన్న ప్రజలపై దాడిచేసాయి. ఈ సంఘటనలో కొంతమంది తప్పించుకుని పారిపోగా ముగ్గురు పిల్లలు కె. హేమన్స్ (9) డి. రూపస్(13) ఎస్ మహేష్(30) తీవ్రంగా గాయపడ్డారు.వీరిని గ్రామస్తులు వారి తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి ఒకరోజు పూర్తి కావస్తున్న అటవీశాఖ అధికారులు ఆచూకీ తెలుసుకోకపోవడం ఆశ్చర్యకరం. అడవిని కాపాడి వన్యప్రాణులను సంరక్షించాల్సిన అటవీశాఖ అధికారులు ఆదాయం కోసం అడవులను అమ్ముకుని వన్యప్రాణుల సంరక్షణ మరిచి వాటిని ఊర్లలోకి తోలి ప్రజలపై దాడులు చేయిస్తూ ఈ అధికారులు మాత్రం మంచి సంరక్షణ చూసుకుని ఇళ్లకే పరిమితమై ఇటు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ అటు అడవులను విక్రయించి అధిక ఆదాయాలు సంపాదిస్తూ నెలనెల జీతాల రూపంలో తీసుకునే ప్రజాధనం కంటే నాలుగు రెట్లు అధికంగా అక్రమ సంపద ఆదా యాన్ని సంపాదిస్తూ ప్రమాదాలను ప్రోత్సహిం చడం రైల్వే కోడూరు నియోజకవర్గ అటవీ శాఖ అధికారులకే దక్కింది.వీరు పట్ల చర్యలు తీసుకొని అడవుల కల్పను కాపాడుతూ వన్యమృగాల సంరక్షణ చేపట్టాల్సిన పై స్థాయి అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వీరు ఇలా ఉంటే వీటి పట్ల ప్రజా సంరక్షణను కాపాడాల్సిన పోలీస్, రెవెన్యూ శాఖల అధికారుల పరిస్థితి వారి తీరు మరీ దారుణంగా ఉంది.ఈ అన్ని శాఖల అధికారుల నిరక్ష్యాల్లతో పంట పొలాల్లోనూ పల్లెల్లోనూ

### పేరూరులో స్లాబ్ కూలి
## ఇద్దరు కార్మికులకు తీవ్రగాయాలు

తిరుపతిరూరల్, మే17 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలం పేరూరులో ప్రమాదకర ఘటన చోటు చేసుకుంది. తిరుపతి- చంద్ర గిరి రోడ్డులో పేరూరు బస్‌స్టాప్ సమీపంలో పాత హీరో హుండా భవనం ముందు భాగాన వరండా పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా స్లాబ్ కూలిపోవడంతో ఇద్దరు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం భవన నిర్మాణ ముందు వరండా పనులు చేస్తుండగా ఒక్కసారిగా స్లాబ్ కూలడంతో ఒరిస్సాకు చెందిన ఇద్దరు కూలీలు శిధిలాల కింద చిక్కుకున్నారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడినవారిని బయటకు తీసి అంబులెన్స్‌లో తిరుపతి రుయా హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న తిరుపతిరూరల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వరండా నిర్మాణ పనులలో భద్రత ప్రమాణాలు పాటించనందునే స్లాబ్ కూలినట్లు గుర్తించారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇద్దరు సిఐలు విఆర్‌కు..

### - బదలీ వెనుక ఆరోపణలు నిర్లక్ష్యమేనా!?

తిరుపతి,మే 17ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలో తిరుపతినగరంలో ప్రధానమైన ఇద్దరు కీలక సిఐలను విఆర్‌కు పంపుతూ డిఐజి షిమోషి ఉత్తర్వులు జారీచేశారు. విధులు నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఓ కేసు విషయంలో ఫిర్యాదులతో ఆయనపై బదలీ వేటు పడింది..ఇక యూనివర్సిటీ సిఐ విషయంలోనూ పలు ఆరోపణలు రావడంతో ఆయనపై వేటు పడింది, క్రమశిక్షణాచర్యల్లో భాగంగా ఆరోపణలు రావడంతోనే తిరుపతి ఈస్ట్ సిఐ శ్రీనివాసులు, ఎస్వీయూనివర్సిటీ స్టేషన్ సిఐ రామయ్యలపై బదలీ వేటుపడింది. ఆదివారం ఉదయం డిఐజి నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. తిరుపతి డివిజన్‌లో ఎంతో కీలకమైన ఈస్ట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిఐశ్రీనివాసులు, యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిఐ రామయ్య లను విఆర్ కు పంపారు.ఆ స్థానాల్లో కొత్తవారికి పోస్టింగ్ కల్పించకపోగా సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న అలిపిరి సిఐ పివిఎస్ రామకిషోర్‌కు ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఇన్చార్జి సిఐగా అదనపు బాధ్యతలు అప్పగించారు.అలాగే తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ సీఐ పి.రామకృష్ణకు యూనివర్సిటీ ఇన్చార్జి సిఐగా అదనపు బాధ్యతలు



అప్పగించడం పోలీసువర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరీ ఈరెండు కీలక సర్కిళ్ళకు తిరుమల 1టౌన్ సిఐ పోస్టును భర్తీచేయాల్సి ఉంది. అదేగాక పలు పోలీస్‌స్టేషన్‌లలో కొందరు పోలీసులు అనధికారికంగా దందాలు చేస్తున్నారని, మామూళ్ళ వసూళ్ళే ధ్యేయంగా పనిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరీ త్వరలోనే కొందరిపై వేటు, సాధారణ బదలీలు చేసేందుకు జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు చర్యలకు ఉపక్రమిస్తున్నారు.

# కుప్పంలో జాతర సందడి..

### 19న గంగమ్మ శిరస్సు ఊరేగింపు
### 20న విశ్వరూప దర్శనం !!



4లో

## గోవిందా ...గుంతలరోడ్లతో నరకయాతన

'వార్త'చిత్రం



తిరుమలకు చేరుకునే ప్రధాన ప్రవేశద్వారం అలిపిరి తనిఖీ కేంద్రంలో రోడ్లునిర్వహణ అధ్వాన్నంగా తయారయ్యాయి. దేశవిదేశాల నుండి వస్తున్న యాత్రికుల నుండి టోల్‌ఫీజు వసూలుచేస్తున్నా టిటిడి భక్తుల సౌకర్యాలను మరచింది. వెరసి అలిపిరి టోల్‌గేట్‌లో ముందే రోడ్లుదెబ్బతిని గుంతలమయంగా మారాయి. వాహనాలు దిగకముందే భక్తులకు గుంతల కష్టాలు స్వాగతమిస్తున్నాయి. టిటిడి అదికారులు ఈ రోడ్లును బాగుచేయడమే ఆలస్యం.

కెఆర్ కిశోర్, స్టాఫ్‌ఫోటోగ్రాఫర్,తిరుపతి

# కాసుల వర్షం కురిపిస్తున్న ఇసుక అక్రమ రవాణా

### యదేచ్ఛగాతరలుతున్న తెల్లబంగారం పట్టించుకోని అధికారులు



ఇసుకను జెసిబి సహాయంతో అక్రమంగా తరలిస్తున్న దృశ్యం

తొట్టంబేడు మే 17 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి, తొట్టంబేడు స్వర్ణముఖి నది, వాగుల్లో జెసిబిలతో ట్రాక్టర్లతో పగలు రాత్రి అని తేడా లేకుండా ఇసుకాసురులు ఇసుకను విచ్చలవిడిగా అక్రమ దందాకు తెరలేపుతున్నారు. ప్రధానంగా తొట్టంబేడు మండలం ఆక్రమణ దారులకు కల్పతరువు కామ ధేనువుగా మారింది. పైసా పెట్టుబడి లేకుండా పలుకుబడి కల్గిన వారు గ్యాంగ్‌లుగా ఏర్పడి పలుకుబడి కల్గిన వారి పేర్లు చెప్పుకుంటూ పోటీ పడుతున్నారు. ఇసుక భవనాలు కట్టడానికే కాకుండా కాస్పెటిక్ వైన్సుకు కూడా వాడకం ఎక్కువైంది. ప్రధానంగా కాంక్రీట్ లకు వేసే ఇసుక స్వర్ణముఖి నదిలో పుష్కలంగా లభిస్తుంది. ఈ ఇసుకాసురులు డాన్‌లుగా మారారు. ప్రకృతి సంపదనుకొల్లగొడుతూ లంచాలు బెదిరింపులతో కాలం గడుపుతూ తమ వ్యాపారాలను సాగించుకుంటున్నారు.. అవినీతిలో మునిగిపోయిన ప్రభుత్వ అధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అక్రమ ఇసుక తవ్వకాలు క్రమంగా హింసత్మకంగా మారుతున్నాయి. ఆధునాతన సాంకేతికతో దీనికి అడ్డుకట్ట వేయవచ్చు. అయితే కాంక్రీట్ ను మరింత ఎక్కువగా రీసైకిల్ చేయొచ్చు కానీ దీని ద్వారా భూభకాసురులకు ఒరిగేది ఏమీ ఉండదు. రాళ్లను పగల కట్టడం ద్వారా ఇసుకను కృత్రిమంగా తయారు చేయొచ్చు అయితే దీనికి అయ్యే ఖర్చు ఎక్కువ. ఇదంతా ఒక ఎత్తైతే ఇసుక రీచ్‌లో పర్మిషన్లు ఉంటే ఇసుకను సరఫరా చేయాలి. తొట్టంబేడు మండలం గుండేలి గుంట విరుపాక్షిపురం వద్ద ఉపనదులు వాగుల్లో విపరీతంగా తోడేస్తున్నారు. ఇసుకను పది అడుగులు తోడేయడం వలన ఉన్న బోర్లు బావులు నీరు కిందికి ఇంకిపోతోంది. వరి చెరకు పంటలకు అస్సలు నీరు అందక రైతులు నష్టపోతున్నారు. ఓవర్ లోడ్లు ట్రాక్టర్లు లారీలు టిప్పర్ల వల్ల గ్రామ రోడ్లు గుంతలమయం అవ్వడమే కాకుండా పంటలు నాశనమవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ వ్యాపారంలో అధికార ప్రతిపక్ష పార్టీల లీడర్ల వాటాదారులు హస్తం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. గుండెలు గుంటలో అధికార ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు కలిసికట్టుగా సిండికేట్గా వ్యవహరిస్తున్నారని వాదన బలంగా వినబడుతోంది. అయితే రోజు ఇక్కడ కొంతమంది కూలీలకి కూలి ఇచ్చి ఇదో పరిశ్రమగా నిర్వహిస్తున్నారనే విమర్శలు బాహాటంగా ఉంది. దీనివల్ల గ్రామస్తులు ఏమి మాట్లాడలేక పోతున్నామని వాపోతున్నారు. దీనిపై శాసనసభ్యులు స్పందించి ప్రకృతి సంపదను కాపాడాలని కోరుతున్నారు. ఇసుక అక్రమరవాణాతో భూగర్భ జలాలు అడుగంటి పోతుండడంతో బోర్లలో నీటిమట్టం తగ్గిపోతుందని రైతులు వాపోతున్నారు. దీనిపై అటురెవెన్యూ అధికారులు ఇటు పోలీసులు ఎందుకు దృష్టి సారించడం లేదని వాదన వినపడుతోంది. గడిచిన రెండు రోజుల వ్యవధిలో ఇసుక ట్రాక్టర్లను తొట్టంబేడు ఎస్సై బాలకృష్ణ పట్టుకున్నారు. ఆ ట్రాక్టర్కు నెంబర్ ప్లేట్ డ్రైవర్ కు లైసెన్స్ కూడా లేదని బండిని సీజ్ చేశారు. అదేవిధంగా విరుపాక్షి పురం వైపు వెళుతున్న ట్రాక్టర్లపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరారు. నిత్యం ఇసుక వ్యాపారం ఐదు లక్షల నుంచి 20 లక్షల వరకు సాగుతోందని అంచనా. దీని ద్వారా ప్రభుత్వానికి తీవ్ర నష్టం వాటిల్లటమే కాకుండా ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాజకీయ చైతన్యం తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్

## ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

శాంతిపురం, మే 17 ప్రభాతవార్త



ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పి కె ఎం ఉడా చైర్మన్ డాక్టర్ బి ఆర్ సురేష్ బాబు పేర్కొన్నారు .ఆదివారం మండల పరిధిలోని కడపల్లి పంచాయతీ కదిరి ఓబనపల్లి గ్రామంలో అశోక్, గ్రామ యువత వారి నూతనంగా ఏర్పాటు చేయించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని వారు ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో రాజకీయమంటే ఏమని తెలిసిందని పేర్కొన్నారు. పట్టెడు అన్నం కూడా ఆ సమయంలోనే దొరికిందన్నారు. అంతకుమునుపు స్థానికంగా 50 లక్షలతో ఏర్పాటు చేసిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ ,కార్మిక బోర్డ్ సభ్యుడు విశ్వనాథ నాయుడు ,మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మణి, చంద్ర, రాజేంద్ర, పెద్దన్న ,గిరి, మంజునాథ్, నామాలప్ప, అశోక్, నాగరాజు, శేఖర్, వెంకటేశు ,సింగిల్ విండో చైర్మన్ గోపాల్ ,బిరేష్ ,బాలాజీ ,శివ, కృష్ణప్ప ,మంజునా థ,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చంద్రకళ ,కడ సభ్యురాలు సుగుణమ్మ, శ్యామలమ్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వేద విద్యలో రాణిస్తున్న వెంకట మహాన్యాస్.

సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా పురస్కారం.

చిట్వేలి, మే17 ప్రభాతవార్త :



చిట్వేలి గ్రామ నివాసి రాయి పెద్ది వెంకట మహాన్యాస్ శర్మ(16) వేద విద్యలో రాణిస్తున్నారు. మైసూరు దత్త పీఠం వారు నిర్వహించిన ఋగ్వేద స్మార్త ప్రథమ స్థానం పొంది శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నట్లు మహాన్యాస తండ్రి సుబ్రహ్మణ్యం శర్మ(సుబ్బు స్వామి) తెలియపరిచారు. ఆదివారం తాను మాట్లాడుతూ కంచి మఠం ఆధ్వర్యంలో తిరుపతి పెరుమాళ్ళపల్లిలో సుబ్రహ్మణ్యం, కృష్ణవేణి దంపతుల ఆధ్వర్యంలో గురువు గోపాల్ భట్టుల వద్ద వేద విద్యను అభ్యసించిన మహాన్యాస్ రఘువంశము, మూర్త దర్శనము, అశ్వలాయన, గుహ్య సూత్రము, శాంతి కమలకరం, ఉపనిషత్తు, ధర్మ ప్రవృత్తి, చండీ యాగము, సూర్య నమస్కారాలు సంబంధిత యోగాధిక్రతువులపై జరిగిన పోటీ పరీక్షలో ప్రతిభ చూపి ప్రథమ స్థానం పొందినట్లు సుబ్బుశర్మ తెలిపారు.పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు,చిన్న వయస్సులో వేదాలపై పట్టు సాధించిన మహాన్యాస్‌ను కుటుంబ సభ్యులు, మండల ప్రజలు అభినందించారు.

## నేడు పెరిగిన డీజిల్,పెట్రోల్‌పై నిరసనకు శ్రీకారం

రైల్వేకోడూరు రూరల్, మే 17 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని వైసీపీ కార్యకర్తల ఆధ్వర్యంలో పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరలపై కోడూరు నియోజకవర్గంలోని పట్టణ ప్రాంత ప్రజలు నిరసనను వ్యక్తం చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు వైసిపి కార్యకర్తలు తెలియజేశారు. టిడిపి యువ సారధి నారా లోకేష్, నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు దీనిపై సంజాయిషీ చెప్పవలసిన అవసరం ఉందని, కేవలం ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసమే ఇంధన వనరుల పై కక్ష సాధింపు సాధిస్తున్నారని దీనిపై ప్రజాసంఘాలు చొరవ తీసుకోవాలని వారు ఆకాంక్షించారు. సోమవారం 11 గంటల సమయంలో నియోజకవర్గస్థాయి వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక ధరల నియంత్రణపై నిరసనను తెలియజేస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వేకోడూరు రూరల్, మే 17 ప్రభాతవార్త

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని శ్రీ దేశెట్టిపల్లి గంగమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నట్లు రైల్వేకోడూరు వైసిపి నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు రామిరెడ్డి ధ్వజ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దేశెట్టిపల్లి ప్రజలు రామిరెడ్డి ధ్వజా రెడ్డికి ఘనంగా పూలమాలలతోనూ, ఘనంగా స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రసాద్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, ఆర్ వి రమణ, ఆనాల వంగార్ రెడ్డి మరియు నాయిని హరికృష్ణ రెడ్డి, మల్లు కృష్ణారెడ్డి, సర్పంచులు ఆర్కె రమణ, అనంతరాజుపేట మైనార్టీ నాయకులు షేక్ షఫీ, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, గౌతం రెడ్డి, కంభం శ్రీనివాసులు రెడ్డి, గని తదితరులు పాల్గొన్నారు.

## సబ్కా జిల్లా నూతన కమిటీ ప్రెసిడెంట్‌గా రామ్‌కుమార్‌రెడ్డి ఏకగ్రీవం

తిరుపతి హెల్త్, మే 17 ప్రభాతవార్త



సబ్కా తిరుపతి జిల్లా రాష్ట్ర బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా టీ .రామ్ కుమార్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం తిరుపతి జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం తిరుచానూరు రోడ్డులో వున్న ఓ హోటల్ అనంత రెసిడెన్సీలో నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్కా రాష్ట్ర కమిటీ ప్రతినిధులు సబ్కా వైస్ ప్రెసిడెంట్ మునిమోహన్ రెడ్డి, స్టేట్ కో ఆర్డినేటర్ కె.శివకుమార్, సబ్కా నెల్లూరు జిల్లా ప్రెసిడెంట్ ఎన్.వేణు గోపాల్ రెడ్డి, సబ్కా గుంటూరు ప్రకాశం ప్రెసిడెంట్ కె.వెంకట్రావు, జిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండ రమేష్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రెసిడెంట్‌గా టి.రామ్ కుమార్‌రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారుగా వివి కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్స్‌గా బి సుబ్రమణ్యం రెడ్డి, ఎస్.సుబ్రమణ్యం రెడ్డి, సెక్రటరీగా ఎస్.సిద్దేశ్వర రెడ్డి, ట్రెజరర్‌గా పి. రవిచంద్రారెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా ఎంపి శ్రీనివాస రెడ్డి, ఆర్ చలపతి రెడ్డిలను, జిల్లా కో ఆర్డినేటర్‌గా ఎన్.భాస్కర్ రెడ్డి, కమిటీ మెంబెర్స్‌గా కె.శ్రీనివాస కుమార్, ఎఎం ఉమాపతి, కె.వి రమణా రెడ్డి, ఎం.రామకృష్ణ రెడ్డి, సురేష్ నాయుడు, సి.మల్లిఖార్జున రెడ్డి, టీ .హరీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టీటీడీ, తిరుపతి మున్సి పల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్లు, జిల్లాలోని వివిధ శాఖలలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## అంతా గోప్యం... ఏపీవో నిర్వాహకం

సత్యవేడు, మే 17 ప్రభాతవార్త:




సత్యవేడు ఉపాధిహామీ పథకంలో ఇది సంగతి జిల్లా ఉన్నతాధికారి నుంచి వచ్చిన ఆదేశాలను గుట్టు చప్పుడు కాకుండా దాచి సస్పెన్షన్ గురైన ఓ మహిళకు తిరిగి ఉద్యోగ బాధ్యతలు అప్పగించిన వైనం సత్యవేడు మండలంలో వెలుగు చూసింది. మండల పరిధిలోని ఉపాధిహామీ పథకం ఏపీవో నిర్వాహకం పట్ల సర్వత్రా విమర్శలు ఉన్నాయి. మండల పరిధిలోని అంబాకం పంచాయతీ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ తన విధి నిర్వహణలో అనేక అక్రమాలకు తెరదీసింది. బినామీ మస్టర్లు, ఏకంగా ప్రత్యేక ప్రతిభావంతులకు మస్టర్లు వేసి ఉపాధి చూపారు. విషయం ఉపాధి తనిఖీల్లో వెలుగు చూసింది. మండల గ్రామసభలో అందరూ విస్మయం చెందారు. ఇదెక్కడి అన్యాయం తప్పు జరిగింది. సుమారు 45000 రికార్డులు ఆధారంగా మింగేశారు. తనిఖీల తంతులో ఈ వ్యవహారం బయటపడింది. సాక్షాత్తు ఉపాదిహామీ పథకం పీడీ శ్రీనివాసప్రసాద్ వివరాలు ఆరా తీశారు. తనిఖీ బహిరంగ సభలో ఫీల్డ్ అసిస్టెంట్ అరుణను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఆదేశాలు కూడా జరిగింది. మార్చి నెల 16 ఆదేశాలు ఇవ్వగా, విని వెంటనే జిల్లా అధికారుల నుంచి కూడా సస్పెన్షన్ ఆధ్వర్యంలో వచ్చాయి. అయితే ఈ ఆదేశాలను తుంగలోకి తొక్కి జిల్లా అధికారులను కూడా లెక్కచేయకుండా మళ్లీ అరుణకు విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించడం జరిగింది. జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశ్వాలనే ఇక్కడ ఏపీవో పట్టించుకోలేదంటే ఆయన పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి పనిలోను అక్రమాల జరుగుతున్నా ఆయన గారు ఏ మాత్రం తనిఖీలకు వెళ్లరు. అంతా కార్యాలయంలోనే జరుగుతున్నాయి. ఇక్కడ ఏపీవో వ్యవహారంపై సమగ్ర దృష్టి పెట్టి ఆయన గారి వ్యక్తిగత విషయాలు వెలికి తీస్తే మరిన్ని నిజాలు బయటకు వస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## కుప్పం మున్సిపాలిటీలో 32వార్డులకు నోటిఫికేషన్

– కమీషనర్ శ్రీనివాసరావు



కుప్పం, మే 17 ప్రభాతవార్త ప్రభుత్వం ఆదేశాల మేరకు కుప్పం మున్సిపాలిటీలో 32 వార్డుల ఏర్పాటుకు సంబంధించి సోమవారం ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 25 వార్డులకు అదనంగా మరో 7వార్డులు ఏర్పాటుచేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఏదేని అభ్యంతరాలు ఉంటే ఈనెల 24వతేది లోగా తమ అభ్యంతరాలు, సూచనలు సమర్పించవచ్చని కమీషనర్ తెలిపారు. ముసాయిదా నోటిఫికేషన్ ప్రతులు అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

## 20న మెడికల్ షాప్ నిర్వాహకుల సమ్మె

కుప్పం, మే 17 ప్రభాతవార్త



తమ డిమా ండ్ల సాధనకు మెడికల్ షాప్ నిర్వాహకులు ఆలిండియా సమ్మెలో భాగంగా కుప్పం నియోజకవర్గంలో సైతం ఈనెల 20న సమ్మె చేపడుతున్నట్లు అఖిల భారత కెమిస్టుల సమాఖ్య కుప్పం అధ్యక్షుడు మునిరత్నం నాయుడు తెలిపారు. ఆదివారం స్థానిక సుజ్ఞానంద ఆశ్రమంలో కెమిస్టులతో కలసి సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలు నిలిపేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్పోరేట్ సంస్థలకు అధిక డిస్కౌంట్లను నిలిపేయాలన్నారు. నకిలీ మందుల విక్రయాలు నివారించాలన్నారు.అక్రమ ఇ-ఫార్మసీలతో ప్రజల ప్రాణాలకు ముప్పుందన్నారు. వీటితో దాదాపు ఐదు కోట్లమంది ఆధారపడిన కుటుంబాల జీవనాధారం ప్రమాదంలో పడిందన్నారు. ప్రజలు కూడా తమ సమ్మెకు మద్దతు పలికి సహకరించాలని ఆయన కోరారు. స ంఘ నేతలు మోహన్‌బాబు, రామ్‌కుమార్, గోవర్ధన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక గంటావూరులో గంగజాతర

పలమనేరు, మే 17 ప్రభాతవార్త:



పలమనేరులో గంగజాతర ముగియడంతో చుట్టుపక్కల గ్రామాల్లోనూ గంగ జాతర సంబరాలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా మున్సిపాల్టీ పరిధిలోని గంటావూరు బిసి కాలనీలో గంగజాతరకు సన్నాహాలు చేస్తున్నారు. ఆలయ చైర్మన్ మురుగన్ ముందుండి అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. ఈ నెల 18న రాత్రి 12 గంటలకు గంగచాటు, 25న రాత్రి 12గంటలకు గెరిగ, శిరస్సు ఊరేగింపు, 26న ఉదయం గంగజాతర అమ్మవారి విశ్వరూప దర్శనం, 27న ఉదయం 5 గంటలకు జలధి ఉత్సవం ఉంటుంది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు.

## మంచి పుస్తకాలు సమాజానికి ఔషదాలు



**పలమనేరు, మే 17 ప్రభాతవార్త:** మంచి పుస్తకాలు సమాజానికి అవసరమైన ఔషదాలని ప్రముఖకవి, రచయిత, విమర్శకుడు పలమనేరు బాలాజీ అన్నారు. ఆదివారం పలమనేరులో రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం నిర్వహించిన అంతర్జాతీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి పుస్తకాలే పునాదులని తెలిపారు. సాహిత్య విమర్శ గ్రంథాలో ఎంవి రామిరెడ్డి రాసిన విస్తార, ప్రస్తార గ్రంథాల్లోని వ్యాసాలను పరిచయం చేశారు. ఎంతో విలువైన విశ్లేషణ చేశారని తెలుగు సాహిత్య విమర్శకు ఇది ఒక మేలిమి కూర్పు అని కొనియాడారు. మానవ సంబంధాల పరిరక్షణకు, ఉన్నత సమాజ స్థాపనకు, స్త్రీల హక్కుల పరిరక్షణకు కవులు, రచయితలు చేసిన ప్రతిపాదనలు ఆయన వివరించారు. చికాగో తెలుగు రచయితల సంఘం నిర్వాహకులు మెట్టుపల్లి జయదేవ్, రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం నాయకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, వల్లూరి శివప్రసాద్, పెనుగొండ లక్ష్మీనారాయణ, ఆనంద్, తుమ్మలూరి సురేష్‌బాబు, కవులు రచయితలు జిఎస్ చలం, రోహిణి వంజారి, కవితశ్రీ, ఎంవి రామిరెడ్డి, బండ్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై క్యాండిల్ లైట్ ర్యాలీ

పలమనేరు, మే 17 ప్రభాతవార్త:



అంతర్జాతీయ ఎయిడ్స్‌పై ఆదివారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రతిఏటా మే నెల 3వ ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా ఈ క్యాండిల్ ర్యాలీ జరపడం ఆనవాయితీ వస్తోంది. ఇందులో భాగంగా పలమనేరు జనవి కాస్ సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి ఆర్టీసీ బస్టాండు కూడలి వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్‌తో మృతిచెందిన వారి కి నివాళలర్పించారు. సిఐ మోహన్‌రెడ్డి, జనవికాస్ సంస్థ అధ్యక్షురాలు ప్రమీల, ఐసిటిసి కౌన్సిలర్ శోభారాణి ఆధ్వర్యంలో కోర్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్, సుమతల, కోర్ స్వచ్ఛంద సేవా సంస్థలు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**పులిచెర్ల, మే 17, ప్రభాతవార్త** శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం జాండ్రపేట పులిచర్ల ఆదివారం ఉదయం కలసస్థాపన రుద్రాభిషేకం మృత్యుంజయం మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయ దాతలు కల్లూరు వాస్తవ్యులు ఎం. వెంకటరమణ రమాదేవి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు.

## నాన్‌టీచింగ్ ప్రమోషన్లపై ఎందుకింత ఉదాసీనత?

శ్రీకాళహస్తి రూరల్,మే 17 ప్రభాతవార్త



ఇంటర్ ఎడ్యుకేషన్ నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఆదివారం ఇంటర్మీడియేట్ ఎడ్యూకేషన్ ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షులు కందాటి విశ్వేరరెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సమస్యలను పరిష్కరిస్తుందని కానీ విద్యాశాఖను ప్రజలకు దగ్గర చేస్తున్న యువ మంత్రి నారాలోకేష్ చిరుద్యోగుల సమస్యలను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ శాఖలో అటెండర్ నుంచి రికార్డు అసిస్టెంట్ వరకు ప్రమోషన్లలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. 10శాతం జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు, 20శాతం జూనియర్ లెక్చరర్స్ ఇన్ లైబ్రరీ, 25శాతం జూనియర్ లెక్చరర్స్ ఇన్ ఒకేషనర్ కోర్సు నాన్‌టీచింగ్ స్టాఫ్ నుంచి త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ విద్యాశాఖ మంత్రితో పాటు ఉన్నతాధికారులకు విన్నవించినట్లు విశ్వేశ్వరయ్య కోరారు.

## వత్తలూరును అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

**పుల్లంపేట, మే 17 ప్రభాతవార్త :** పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని రైల్వే కోడూరు శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్నారు . ఆదివారం రైల్వే కోడూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డితో కలిసి వత్తులూరు పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు వడ్డీపల్లిలోని శ్రీఎల్లమ్మ తల్లిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం జడ్పీ హైస్కూల్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రావెల్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్డిపల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కూడా చైర్మన్ రూపానందరెడ్డిని గజమాలతో ఘన స్వాగతం పలికారు. వత్తలూరు పంచాయతీలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరుస్తామని, ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్తలూరు మాజీ సర్పంచ్ మల్లేష్, కావేటి వెంకటసుబ్బయ్య యాదవ్, మండల టిడిపి బాధ్యుడు చంద్రశేఖర్ నాయుడు, పోలి జగదీశ్ రెడ్డి, సింగం ఆదినారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## మెడికల్ షాప్‌ల మూసివేతకు సహకరించండి

రామకుప్పం, మే 17 ప్రభాతవార్త



అఖిలభారత సమైక్య కెమిస్టు ఆధ్వర్యంలో ఈనెల 20న మెడికల్ షాప్‌ల మూసివేతకు సహకరించాలని కుప్పం అసోసియేషన్ అధ్యక్షుడు మునిరత్నం నాయుడు, కార్యదర్శి మోహన్ బాబు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మందుల దుకాణదారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆన్ లైన్ ద్వారా మందులు అమ్మకాలు నిలిపివేయాలి అన్నారు. కార్పొరేట్ సంస్థలకు ధరల డిస్కౌంట్ లను నిలిపివేయాలని నకిలీ మందుల అమ్మకాన్ని నివారించాలన్నారు. ఆల్ ఇండియా కెమిస్టు ఆధ్వర్యంలో ఈనెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల దుకాణదారులు సోమేశ్వర్, రాజా, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటలపై ఏనుగుల దాడులు

రామకుప్పం, మే 17 ప్రభాతవార్త

మండలంలోని ననియాల అటవీ సమీప ప్రాంతంలో ఉన్న మామిడి తోటలపై జంట ఏనుగులు దాడులు చేశాయి. శనివారం రాత్రి జంట ఏనుగులు అటవీ ప్రాంతం నుంచి గ్రామాల వైపు చొరబడి రైతులు సాగు చేస్తున్న మామిడి తోటలపై కొమ్మల విరిచి కాయలను నేలరాల్చాయి. రైతులు తమ పంట పొలాల వైపు వెళ్లేందుకు భయాందోళన గురై ఇంటి వద్దకే పరిమితమవుతున్నారు. రాత్రి కాగానే ఏదో ఒక గ్రామంలో ఏనుగులు ప్రత్యక్షమై అలజడి సృష్టిస్తున్నాయి. వీటిని అడవిలోనికి మళ్లించేందుకు అధికారులు ,సిబ్బంది బాణ సంచా పేల్చి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు చొరవ తీసుకొని ఏనుగుల దాడులను నివారించాలని రైతులు కోరారు.

## ఆదివారమైతే జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్

శాంతిపురం, మే 17 ప్రభాతవార్త



కుప్పం పలమనేరు జాతీయ రహదారిలో ఆదివారమైతే మండల కేంద్రమైన శాంతి పురంలో భారీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఇది ఏదో ఒక వారం కాదు ప్రతి ఆదివారము ఇలానే జరుగుతోంది. గంటల తరబడి వాహనాలు జాతీయ రహదారిపై నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. జాతీయ రహదారిపైనే మండల పరిధిలోని బడుగుమాకనపల్లిలో వారపు సంత పశువుల సంత నిర్వహించడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతోంది. రాళ్ళబుదుగురు పోలీసులు ప్రతి ఆదివారము ఉదయం ట్రాఫిక్ జామ్ కాకుండా చేసేందుకు కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోతోంది .ఉదయం 6 8 గంటల వరకు ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఈ విషయంపై అధికారులు, ప్రజాప్రతిని ధులు స్పందించి సంతకు వేరే స్థలమైన చూసి సంతను మార్చడం చేస్తే తప్ప సమస్యకు పరిష్కారం దొరకదని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ విషయంపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టవలసి ఉంది.

## జోసఫ్‌రాజుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జాతీయ పురస్కారం

చిత్తూరురూరల్, మే 17 ప్రభాతవార్త:



భారతీయ తెలుగు రచయితల సమాఖ్య ఎంవి కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ సపోర్టు సంస్థ అధ్యక్షులు జోసఫ్‌రాజుకు 2026 ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జాతీయ పురస్కారం అందజేసారు. చిత్తూరు పట్టణం, ఓ ప్రైవేట్ హోటల్ నుందు జరిగిన రచయితల సమాఖ్య సమావేశంలో ఈ అవార్డును జడ్పీ చైర్మెన్ శ్రీనివాసుల చేతుల మీదుగా ప్రదానం చేసారు. ఈ సందర్భంగా జోసఫ్‌రాజు మాట్లాడుతూ తాను చేస్తున్న నిరాశ్రయులకు మూడు పూటల భోజనం, నూతన వస్త్రాలు, నిత్యం వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించడం, క్యాన్సర్ బాధితులకు ఆర్థిక సహాయం అందజేయడం వంటి సేవలను గుర్తించి ఇవ్వడం చాలా ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మెన్ శ్రీనివాసులు, రచయితల సంఘం కట్టమంచి బాలక్రిష్ణారెడ్డి, కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ ఎంవి శ్రీధర్‌రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి మోహన్‌కుమార్, రచయితల సంఘం డాక్టర్ రామలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్

– కలెక్టర్ సుమిత్‌కుమార్



**చిత్తూరు, మే 17 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్ లోని నూతన సమావేశభవనంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే అర్జీదారులు తాము సమస్యలపై అధికారులకు సమర్పించిన అర్జీల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవడానికి 1100 నెంబర్‌కు డయల్ చేసి సమాచారం తెలసుకోవచ్చునన్నారు. కలెక్టరేట్‌లో ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలకు హాజరై ప్రజల నుండి సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పెంచిన పెట్రోల్, డిజీల్ ధరలు తగ్గింపు

– ఎంపిపి హేమలత సురేష్‌రెడ్డి డిమాండ్

పెనుమూరు, మే 17 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజీల్ ధరలను సత్వరం తగ్గించాలని ఎంపిపి హేమలత సురేష్‌రెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశంలో ఎన్డీఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఒక్క పెట్రోల్, డిజీల్ ధరలను మాత్రం 20 సార్లు పెంచడం జరిగిందని ఆమె విమర్శించారు. ఫలితంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య, మధ్య తరగతి ప్రజలపై భారం మోపబడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని ఎన్డీఎ ప్రభుత్వం అమెరికా–ఇరాన్ యుద్ధం సాకు చూపించి పెట్రోల్, డిజీల్ లీటరుపై రూ.4 పెంచడం దారుణమన్నారు. గత రెండు సంవత్సరాలుగా కూరగాయలు, పప్పుదినుసుల ధరలు ఆకాశం అంటాయని, ఇక పెట్రోల్, డిజీల్ ధరలు సైతం పెరగడంతో సామాన్యులు పస్తులు వుండాల్సిన పరిస్థితులు దాపురిస్తాయన్నారు. బిజెపి నాయకులు పెట్రోల్, డిజీల్ ధరల పెంపును సమర్థించడం వారి అవివేకంకు నిదర్శనమన్నారు. పెంచిన పెట్రోల్, డిజీల్ ధరలను తగ్గించకుంటే ఆందోళనకు సిద్ధం అవుతామని ఆమె హెచ్చరించారు.

## సలీమ్ చేతుల మీదుగా జాయినింగ్ లెటర్

పూతలపట్టు, మే 17, ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ హుమ్యూనిటీ రైట్స్ అండ్ మీడియా ఆర్గనైజింగ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జస్బీర్ ఆదేశాల మేరకు నగిరి బ్రాంచ్ ఆఫీస్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. సలీమ్ చేతుల మీదుగా ఐడి కార్డు జాయినింగ్ లెటర్ అందజేశారు. చిత్తూరు జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎస్. హమీద్ భాషను నియమించడం జరిగింది. అలాగే ఎస్. హమీద్ భాష మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను చిత్తూరు జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యాయులుగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. సలీంకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే స్పందిస్తూ పై అధికారులు తెలియజేసి ప్రజల సమస్యలు పరిష్కారాలు వైపు ముందుండి నడిపిస్తానన్నారు. నాకు ఇలాంటి అవకాశం ఇచ్చిన చిత్తూరు జిల్లా మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఎస్.ఎం సిరాజ్‌కి, చిత్తూరు జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎంవి కుమార్, మరినా, తోటి సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు.

## అలరించిన స్థానిక కళాకారుల ప్రతిభ

కుప్పం, మే 17 ప్రభాతవార్త



కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ జాతరలో భాగంగా నిర్వహిస్తున్న సా ంస్కృతిక కార్యక్ర మాలు అలరిస్తున్నాయి. స్థానికం గా ఉన్న వివిధ కళాకారులను ప్రోత్స హించేలా వారికి సైతం ప్రదర్శనలు నిర్వహించే అవకాశాన్ని కల్పించారు. ఈ పోటీల్లో కొత్తపల్లికి చెందిన బెట్టప్ప గ్రూప్ ప్రథమ బహుమతిని సపాధించింది. కుప్పంకు చెందిన నుపుర నృత్యాలయ ద్వితీయ బహుమతి, కుప్పం ఎస్‌పిఆర్ డ్యాన్స్ అకాడమీ తృతీయ , నటరాజ నాట్యాలయ నాలుగో బహుమతి, శాంతిపురం శ్రీదివ్య నాట్యశాల ఐదో బహుమతిని గెలుసుకున్నారు. ఆలయ చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, కమిటీ సభ్యులు, సాంస్కృతిక కమిటీ సభ్యులు విజేతలకు బహుమతులు

# తిరుపతి డివిజన్

## నేడు శెట్టిపల్లి భూముల ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

**తిరుపతి కార్పొరేషన్, మే 16 ప్రభాతవార్త:**
దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిన సంగతి మనందరికీ తెలిసిందే. ఇందులో భాగంగా, ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసుకున్న లబ్ధిదారులందరికీ సోమవారం తిరుపతి కచ్చాపి ఆడిటోరియంలో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేయడానికి తుడా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ చేతుల మీదుగా మరియు తుడా చైర్మన్, శాసన సభ్యుల సమక్షంలో లబ్ధిదారులకు నేరుగా పత్రాల పంపిణీ చేయనున్నారు. రిజిస్ట్రేషన్ పత్రాలను తీసుకునే సమయంలో లబ్ధిదారుని గుర్తింపు పరిశీలన కొరకు ఒరిజినల్ ఆధార్ కార్డు తప్పనిసరి. .

## గంజాయికి, వైసిపికి మధ్య విడదీయలేని బంధం

**డా.జి.దశరథాచారి డా.యం.ఉమేష్ రావు**

**తొట్టంబేడు, మే 17 ప్రభాతవార్త**



ప్రముఖ ఆధ్యాత్మిక నగరంగా విరాజిల్లుతున్న తిరుపతి నగరంలో అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తున్న వైసిపికి, గంజాయికి మధ్య విడదీయలేని బంధం ఉన్నదని విశ్వబ్రాహ్మణ సంక్షేమంఅభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి.జి.దశరథాచారి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. కలియుగ దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల తిరుపతి పరిసరాలలో ఆధ్యాత్మికతను కనుమరుగు చేయాలన్న కుట్రలో భాగంగానే భూమన కుటుంబ కనుసన్నుల్లో గంజాయి క్రయవిక్రయాలు జరుగుతున్నాయని, మొన్నటి రోజు భూమన ప్రధాన అనుచరుడైన వైసిపి క్రియాశీలక నేత భాను ఆరు కిలోల గంజాయితో పోలీసులకు పట్టుబడిన విషయమే దీనికి మంచి ఉదాహరణగా చెప్పవచ్చు అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, రాష్ట్ర కార్యదర్శి మరియు గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, తంగేళ్ళ పాలెం పిఏసియస్ చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, తిరుపతి పార్లమెంటు నాయకుడు గంగనపల్లి రమేష్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## 19తో ముగియనున్న ఓపెన్ వర్సిటీ డిగ్రీ పరీక్షల ఫీజు గడువు

**తిరుపతి విద్య మే 17 ప్రభాత వార్త**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో డిగ్రీ పలు సెమిస్టర్లకు సంబంధించి పరీక్షల ఫీజు గడువు ఈనెల 19వ తేదీతో ముగియనుందని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల అంబేద్కర్ స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ 6వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 14 నుంచి 19వరకు, నాల్గవ సెమిస్టర్ పరీక్షలు జూన్ 21 నుంచి 28వరకు, రెండవ సెమిస్టర్ పరీక్షలు జూన్ 30 నుంచి జూలై 6వ తేదీవరకు జరగనున్నాయని తెలియజేశారు. ఇప్పటి వరకు పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు ఈనెల 19వ తేదీ లోపు చెల్లించాలని సూచించారు. అలాగే పీజీ పలు కోర్సులకు సంబంధించి సెకండ్ ఇయర్ పరీక్షలు జూలై 10 నుంచి 15వ తేదీవరకు, ఫస్ట్ ఇయర్ పరీక్షలు జూలై 17 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పీజీ కోర్సులకు సంబంధించి పరీక్ష ఫీజుతో పాటు మరిన్ని వివరాలకు అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ అధికారిక వెబ్సైట్ను సంప్రదించాలని సూచించారు.

## ఎర్ర బ్యాడ్జిలతో విధులకు హాజరైన ఆర్టీసీ ఉద్యోగులు

**సత్యవేడు, మే 17 ప్రభాతవార్త:**



ఏపీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెలలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో భాగంగా మొదటి, రెండో రోజు ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు.అనంతరండిపోఅధ్యక్షుడు ఎం.నాగరాజు ఆధ్వర్యంలో డిపో గేటు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్షుడు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సులనార్టీసీ ద్వారానే నడపాలని, ప్రైవేటీకరణను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, స్త్రీ శక్తి పథకం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, డీఏ, పీఆర్సీ బకాయిలు చెల్లించి ఐఆర్ ప్రకటించి పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కోశాధికారి కార్తీక్, పబ్లిసిటీ కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు సరిత, గ్యారేజీ అధ్యక్షుడు మునస్వామి, సీనియర్ నాయకులు చంద్రయ్య, ఎం.వి.కె.రెడ్డి, డి.జి.శేఖర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## అంజూరు గ్రామ సచివాలయ పరిధిలో

### పారిశుధ్య అపరిశుభ్రత లోపం నిర్లక్ష్యంలో అధికారులు

**కేవీబీ పురం, మే 17 ప్రభాతవార్త:**



మండలంలోని అంజూరు గ్రామ పరిధిలో పారిశుధ్య అపరిశుభ్రత లోపం పైన అధికారులు రోజు రోజుకు దీనస్థితికి దిగజారి పోతున్నారని అంజూరు గ్రామ ప్రజలు నిరసనలు గుప్పిస్తున్నారు. గ్రామ ప్రజలు పలుమార్లు గ్రామ స్థాయి అధికారులకు తెలియజేసినప్పటికీ మాకు ఏమీ తెలియదన్నట్లు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ప్రతి గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను తీసుకువస్తుంటే ఇలాంటి వైనం సరికాదని తెలిపారు. గ్రామస్తులు సచివాలయ అధికారులను ప్రశ్నిస్తున్నా కూడా వారు గ్రామంలోని మెయిన్ రోడ్డు, గ్రామ సచివాలయం వరకు పారిశుధ్యం నిర్వహిస్తున్నారని, అధికారులను నిలదీస్తే ఇంకా నిధులు విడుదల కాలేదని నిధులు వస్తేనే సదరు పారిశుధ్య కార్మికులు జీతం తీసుకుని పని చేస్తారని అధికారులు వెల్లడించారు. అంజూరు గ్రామంలో ముస్లిం కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, ఇదే రోడ్డులో చెత్త పేరుకుపోయి ఉందని, రాబోయే రెండు నెలల్లో రథోత్సవం జరుగుతుందని, కావున అధికారులు స్పందించి పారిశుధ్యం శుభ్రం చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గ్లోబల్ బిజినెస్ అవార్డు అందుకున్న పల్లా మునిశేఖర్ యాదవ్

**కేవీబీ పురం, మే 17 ప్రభాతవార్త:**



తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం వేములపూడి గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా నాయకుడు పల్లా మునిశేఖర్ యాదవ్ జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. దేశ రాజధాని న్యూ ఢిల్లీలో నిర్వహించిన భారత్ గౌరవ రాష్ట్రీయ పురస్కార్-2026 కార్యక్రమంలో ఆయనకు ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ బిజినెస్ అవార్డు ప్రదానం చేశారు. వ్యాపార రంగంలో ప్రతిభ కనబరుస్తూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుఐన పాత్ర పోషించడం, యువతకు మార్గదర్శకంగా నిలిచే నాయకత్వ లక్షణాలు ప్రదర్శించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జాతీయ వేదికపై ఈ గుర్తింపు లభించడం కేవీబీ పురం మండలానికి, వేములపూడి గ్రామానికి గర్వకారణమని స్థానిక ప్రజలు, గ్రామస్తులు వ్యాపారవేత్తలు ఆనందం వ్యక్తం చేస్తూ మునిశేఖర్ యాదవ్‌కి అభినందనలు తెలిపారు. గ్రామీణ స్థాయిన నుంచి దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించడం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## ప్రతికూల భావాలే ఒత్తిళ్లకు కారణం: సైకాలజిస్ట్ సుధాకర్ రెడ్డి

**తిరుపతి విద్య, మే 17 ప్రభాతవార్త**



మనుషుల్లో కలిగే ప్రతికూల భావాలే మానసిక ఒత్తిళ్లకు ప్రధాన కారణమని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్.బి. సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తిరుపతిలో జరిగిన గోవిందరాజ స్వామి వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన ఒత్తిళ్ల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. భయం, ఆందోళన, ఆత్మన్యూనత వల్ల శరీరంలో స్ట్రెస్ హార్మోన్లు విడుదలై ఆరోగ్యం దెబ్బతింటుందని, సమస్యలు వచ్చినప్పుడు సానుకూల దృక్పథంతో పరిష్కరించుకోవాలని సూచించారు. సమతుల ఆహారం, వ్యాయామం, సరైన నిద్ర, ఓర్పు ఒత్తిడిని తగ్గిస్తాయన్నారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ క్రమబద్ధమైన జీవన విధానం అవసరమన్నారు. పారిశ్రామికవేత్త డా.పి.సి.రాయలు అల్పాహార వితరణ చేశారు. ఇదే వేదికపై 11 మంది వాకర్స్ సభ్యులు రూ.1.50 లక్షల విలువైన సిట్టింగ్ బెంచ్‌లను అసోసియేషన్‌కు విరాళంగా ఇచ్చారు. అనంతరం దాతలను, అతిథులను ఘనంగా సన్మానించారు. డాక్టర్ కడివేటి మునిరత్నం, శ్యాంబోల హరినాథ్ ఆరోగ్య గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం.ఆర్. భారతి, కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, కోశాధికారిమధుసూదనరెడ్డి, విశ్రాంత అధికారులు శంకర్, కాటమరాజు, పోతప్ప తదితరులు పాల్గొన్నారు

## నేడు పెట్రోల్, డీజిల్ ధరలపై వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**కేవీబీ పురం, మే 17 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ప్రజల మీద భారాన్ని మోపుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలపై వైసీపీ పార్టీ ఆదేశాల మేరకు సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ సూచనలతో సోమవారం ఉదయం కేవీబీ పురం మండలంలోని మహానేత వైఎస్ రాజశేఖర్ విగ్రహం వద్ద ప్రజలతో కలిసి వైసీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జడ్పీటీసీ, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ మండల స్థాయి అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు.

## 31న న్యూ మ్యాక్స్ కుంఫూ సౌత్ ఇండియన్ పోటీలు

**శ్రీకాళహస్తి, మే 17 ప్రభాతవార్త**



న్యూ మ్యాక్స్ కుంఫూ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.ఎన్. రవికుమార్, నేషనల్ ప్రెసిడెంట్, రిటైర్డ్ ఎస్పీ డాక్టర్ రాజశికామణి ఆదేశాల మేరకు ఈ నెల 31వ తేదీన శ్రీకాళహస్తిలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశా లలో న్యూ మ్యాక్స్ కుంఫూ సౌత్ ఇండియన్ కాంపిటీషన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణంలో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి కార్యక్రమ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరుకావలసిందిగా పోలీస్ అకాడమీ ట్రైనర్ ఎస్పీ సుబ్రహ్మణ్యం, జిల్లా అదనపు ఎస్పీ వెంకటరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. అదనపు ఎస్పీ వెంకటరావుతో కార్యక్రమానికి సంబంధించిన వివరాలను చర్చించినట్లు పేర్కొన్నారు. అలాగే స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానిం చాలని కమిటీ సమావేశంలో నిర్ణయించారు. స్కూలు విద్యార్థుల్లో మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొం దించేందుకు కరాటే, యోగా, భరతనాట్యం వంటి శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని, ఇవి పిల్లలను మానసికంగా ఉల్లాసంగా ఉంచడంలో దోహదపడతాయని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో టౌన్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, న్యాయవాది గుమ్మళ్ల రాజేశ్వరరావు, రమేష్ బాబు, సయ్యద్ బాబా ఫరీద్, ఆర్. సూర్యకుమార్, కే. ఉదయ భాస్కర్, బాబ్జాన్, జుమ్లేష్, భావజాన్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు దినేష్ శర్మ మాస్టర్‌ను 98942 15845 నంబర్‌లో సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## 19న మినీ మహానాడు

**తొట్టంబేడు, మే 17 ప్రభాతవార్త**
స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో భాగంగా, తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా ఒకే వేదికపైకి వచ్చే సమయం ఆసన్నమైందని వెంకటసుబ్బయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మన ప్రియతమ నేత బొజ్జల గోపాలకృష్ణరెడ్డి స్ఫూర్తితో,తనయుడు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు వేడుకను తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఘనంగా పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద పార్టీ కార్యాలయంలో నిర్వహించుకోబోతున్నాం అని తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ మెరిమి.వెంకటసుబ్బయ్య ఆదివారం పత్రికల వారికి తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అది ఒక కుటుంబం,ఈ పసుపు పండుగను పురస్కరించుకొని మన పార్టీ సిద్ధాంతాలను, భవిష్యత్ కార్యాచరణను, నియోజకవర్గ ప్రగతిపై చర్చించుకుందాం అని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియుక్లస్టర్,యూనిట్,బూత్‌ఇంచార్జ్ లు అభిమానులు అందరూ హాజరై జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## గోగినేనిని పరామర్శించిన మాజీ మండల అధ్యక్షుడు

**తొట్టంబేడు మే 17 ప్రభాతవార్త**



తిరుపతి పార్లమెంట్, శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం, కొనతనేరి పంచాయితీ గుర్రప్ప నాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు ఇటీవల గుండె నొప్పితో చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొంది స్వగృహానికి వచ్చారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు సాలి రాజా ఆయనను పరామర్శించి మనోధైర్యంతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని, ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డితో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చే విధంగా చేస్తామని భరోసా కల్పించారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య: ఎంఈఓ

**ఏర్పేడు, మే ప్రభాతవార్త**



ఏర్పేడు మండలం మడిబాక పంచా యతీ రాజుల కండ్రిగ ఆదర్శ పాఠశాలలో ఆదివారం ప్రభుత్వ పాఠశాల ల్లోనే ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి ప్రేమలత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజులకండ్రిగ గ్రామంలో నిర్వహించిన బడి పిలుస్తోంది ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బాల సరస్వతి మాట్లాడుతూ ఇప్పటివరకు 26 మంది విద్యార్థిని విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో చేర్పించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు, మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నకుమార్, అరుణ్ కుమార్,సు భాషిని,అరుణ్ కుమారి,గుండ్రాజు మురళి రాజు,మాజీ సర్పంచ్ కడివెల్ల చెంగల్ రాజు, శ్రీనివాసరాజులురాజు, సాంబశివరాజు, ప్రగతి వాలంటరీస్ పాల్గొని విద్యార్థులను బడిలో ఆహ్వానించారు.

## 20 ఏళ్ల తర్వాత నేడు ప్రారంభోత్సవం

### హోం మంత్రి రాక: మాటలకే పరిమితమైన ట్రాఫిక్ స్టేషన్

**శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త**




శ్రీకాళహస్తిలో నూతనంగా నిర్మించిన టూటౌన్ పోలీసు స్టేషన్‌ను రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత సోమవారం ఉదయం 10గంట లకు ప్రారంభించను న్నారు.ఈ మేరకు శ్రీకాళహస్తి డివైయస్‌పి నరసింహామూర్తి ధృవీకరించారు. అయితే శ్రీకాళహస్తిలో అస్తవ్యస్తమైన ట్రాఫిక్‌ను క్రమబద్ధికరించేందుకు 'ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఏళ్ళ తరబడి ఏర్పాటు ప్రకటనలకే పరిమితమైంది.శ్రీకాళహస్తి పరిధిని పరిగణలోకి తీసుకున్న నాటి శాసనసభ్యుడుబొజ్జల గోపాలకృష్ణారెడ్డి టూటౌన్ పోలీసు స్టేషన్ కావాలని పట్టుబట్టారు. అయితే ఇక్కడ 2009లో టూటౌన్ పోలీసు స్టేషన్ మంజూరు అయ్యింది. అయితే ఎక్కడ కట్టాలనే మీమాంసంలో కొంత కాలం గడిచింది. పోలీసు స్టేషన్ మంజూరు అయ్యింది కాబట్టి ఎక్కడో ఓ చోట నిర్వహించాలి కాబట్టి తొట్టంబేడు మండల పొలిమేరల్లో అద్దె ఇంటిలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ స్టేషన్ పట్టణానికి దూరం గా ఉండటంతో పలు విమర్శలు చోటు చేసుకున్నాయి. ఇక పట్టణాన్ని కూడా రెండుగా విభజించారు. ఆర్‌టిసి బస్టాండులోని తూర్పు వైపు అంతా టూటౌన్, పడమర వైపు ఉన్న ప్రాంతమంతా వన్‌టౌన్‌గా విడగొట్టారు.కొన్ని సమయాల్లో కేసులకు సంబంధించి సరిహద్దు వివాదాలు కూడా చోటు చేసుకున్నాయి.

### ఏళ్ళ తరబడి నిర్మాణం . . .

శ్రీకాళహస్తి టూటౌన్ పోలీసు స్టేషన్ నిర్మాణం నత్తనడకను మరిపించింది. 2009లో టూటౌన్ పోలీస్‌స్టేషన్ మంజూరు అయితే స్థల ఎంపికకు కొన్ని సంవత్సరాలు పట్టింది. తరువాత నిర్మాణాన్ని ప్రస్తుత రూరల్,తొట్టంబేడు మండల పోలీసు స్టేషన్‌ల సముదాయాన్ని నిర్ధారించారు. నిర్మాణ బాధ్యతను కార్పొరేషన్‌కు అప్పగించారు. 2019లో అదికారానికి వచ్చిన వైకాపా ప్రభుత్వ పాలనలో నిధులను మంజూరు చేయక కాంట్రాక్టర్ పనులను ఆపేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుదీర్‌రెడ్డి హోం మంత్రితో పలుమార్లు చర్చించారు.జిల్లా ఎస్‌పిలతో సమాలోచనలు జరిపారు.ఎట్టకేలకు నిధుల విడుదలతో పోలీసుస్టేషన్ నిర్మాణం పూర్తి అయ్యింది. ఈ భవనాలను సోమవారం రాష్ట్ర హోం శాఖ మంత్రి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరుకానున్నారు.

## వృద్దులకు మంచాలు, దిండ్లు పంపిణి

**శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సారధ్యంలో ఆదివారం వృద్దులకు నిరుపేదలకు మంచాలు,దిండ్లు, దుప్పట్లు పంపిణి చేసారు.హెల్పింగ్ హ్యాండ్స్ సారధ్యంలో ప్రత్యేకావసరాల వృద్దులకు నెల సరి నిత్యావసర సరకులను అందిస్తున్నారు.ఈ నేపధ్యంలో పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ నేపధ్యంలో ఆదివారం నగరి వీధిలోని కార్యాలయంలో వృద్దులను గుర్తించి వారికి మంచాలు, దిండ్లు,దుప్పట్లును అందించారు.ఈ సందర్బంగా వ్యవస్థాపకులు మునీర్‌బాషా మాట్లాడుతూ మనిషి పుట్టినందుకు జీవన రహస్యాన్ని తెలుసుకొని అల్లాహ్ ఆదేశాల మేరకు తాను సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత నిరుపేదలకు అందించాలన్న ఆదేశాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో సుధాల్యాబ్స్ అధినేత హబీబ్, ప్రముఖ న్యాయవాది గరికపాటి రమేస్,బాబు, కోళ్ళూరు హరినాయుడు,తదితరులు పాల్గొన్నారు. లోబావి సమీపంలోని వృద్ధాశ్రమంలో ఉన్న వృద్దులకు సహాయాన్ని అందించారు.

## రాలేరు ప్రాజెక్టు కాలువలు నిర్మించి సాగునీరందించాలి

### కోటమంగాపురం రైతులు డిమాండ్

**కేవీబీ పురం, మే 17 ప్రభాతవార్త:**
రాలేరు ప్రాజెక్టు కాలువలు నిర్మించి సాగునీరందించాలని దిగువపుత్తూరు, కోటమంగాపురం రైతులు, గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలో ఉన్న ఆరె, రాలేరు ప్రాజెక్టు నుంచి సాగునీరు అందించాలని, సంబంధించిన కాలువలు కూడా నిర్మించాలని ఆ చెరువకు దిగువపుత్తూరు, కోటమంగాపురం, సూర్యనారాయణపురం గ్రామాల్లోని రైతుల సాగు భూములన్నీ ఆయకట్టుగా చూపి ఉన్నామని, కానీ ఒక చుక్క నీరు కూడా మాకు అందలేదని వాపోయారు. దీనిపై సంబంధిత ఇరిగేషన్ శాఖ సాగునీటి కాలువ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పలువురు రైతులు ఇప్పటి నుంచి కాలువల నిర్మాణం చేపట్టకపోతే సాగునీరు అందడం కష్టమని సాగునీటి కాలువల నిర్మాణపు పనులు చేపట్టాలని పలువురు తెలిపారు. అనంతరం మాజీ జడ్పీటీసీ ఎం.శ్రీహరి యాదవ్, చంద్రశేఖర్ నాయుడు తదితరులు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్మశానదారి నిర్మించండి

### – మహాదేవపురం గ్రామస్తులు డిమాండ్

**కేవీబీ పురం, మే 17 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కేవీబీపురం పంచాయతీకి చెందిన మహాదేవపురం(జోడిరెడ్డి కండ్రిగ) గ్రామానికి శ్మశాన దారి నిర్మించాలని శనివారం పలువురు స్థానిక గ్రామస్తులు డిమాండ్ చేశారు. 25 సంవత్సరాలుగా శ్మశాన దారికి ల్యాండ్ ఇస్తామని ప్రభుత్వం అప్పట్లో ఉన్న రెవెన్యూ డివిజన్ ఆర్డీవో అధికారి పటిష్టమైన చర్యలు చేపట్టి స్థలాన్ని కూడా పరిశీలించారు. కానీ ఇంత వరకు శ్మశాన దారిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆరోపించారు. ఎవరైనా మరణిస్తే వారి శవాన్ని పొలాల గట్టుపై మోసుకుని తీసుకుపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. అప్పట్లో అధికారుల దృష్టికి తీసుకొస్తే శ్మశాన దారికి భూమి ప్రపోజల్ పంపించడం జరిగిందని, తరువాత ఆర్డీవో కూడా పరిశీలించారు. కానీ ఇంత వరకు శ్మశాన దారిపై చర్యలు చేపట్టలేదని, నిర్మించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి శ్మశాన దారిని ఏర్పాటు చేయాలని, కావున రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు శ్రీనివాసులు, కాటయ్య, కాటముని, జ్యోతి, భాస్కర్ తదితరులు కోరుతున్నారు.

## మాతమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**విజయపురం, మే 17 ప్రభాతవార్త:**



మండలంలోని నారపరాజు ఆది ఆంధ్రవాడలో జరుగుతున్న మాతమ్మ అమ్మవారి కొలుపు మహోత్సవంలో భాగంగా ఆదివారం నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొని ప్రత్యేక హోదా కార్యక్రమాల్లో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ లక్ష్మిపతిరాజు, నాయకులు రమేష్‌రాజు, దశరథరాజు, సమరసింహారెడ్డి, రాఘవులురాజు, పలువురు అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.అనంతరం మండలంలోని అమగుంట గ్రామానికి వెళ్లి ఆపరేషన్ చేసుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ సీనియర్‌నాయకుడు పరందామనాయుడుని పరామర్శించి, ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## మాతమ్మ కొలుపు మహోత్సవంలో మాజీ మంత్రి రోజా

**విజయపురం, మే 17 ప్రభాతవార్త:**



మండలంలోని జంబాడ ఆది ఆంధ్రవాడలో జరుగుతున్న మాతమ్మ కొలుపు మహోత్సవంలో ఆదివారం మాజీమంత్రి రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాతమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖశాంతులు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులు, ఆలయ కమిటీ సభ్యులు రోజాకు పూలమాల వేసి శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుణశేఖర్‌రెడ్డి, శివరాజు, సతీష్ యాదవ్, నారపరాజు, భాస్కర్‌రాజు, జిల్లు దాస్, ప్రసన్నకుమార్, శ్రీరాములు, శంకర్, మాతమ్మ అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో అంకురార్పణ

**పుత్తూరు రూరల్, మే 17 ప్రభాతవార్త:**
పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డులో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా ఈ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆలయ చైర్మన్ దిలీప్‌కుమార్ ధర్మకర్తల మండలి ఓ ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ సోమవారం ఉదయం విఘ్నేశ్వర అభిషేకం పూజా కార్యక్రమం అనంతరం గోపూజ కార్యక్రమం, సాయంత్రం వాస్తు శాంతి అంకురార్పణం మృత్యం గ్రహణం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ అర్చకులు మురళీధర్ గురుకుల్ తెలిపారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.

## ఆధ్యాత్మికతతో గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు

### – మే 27న గరుడ సేవ, 30న రథోత్సవం

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:**



తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుండి 31వ తేదీ వరకు వైభవంగా, మరింత ఆధ్యాత్మిక శోభ కనిపించేలా నిర్వహించనున్నట్లు టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర తెలిపారు.బ్రహ్మోత్సవాల నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను టిటిడి జెఈఓ వి వీరబ్రహ్మం, డాక్టర్ ఎ.శరత్ ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలిసి ఆవిష్కరించారు. వేసవి దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళ కళ లాడేలా చలువ పందిళ్లు, ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణలు, రంగురంగుల ముగ్గులు, పుష్పాలంకరణలు, వైట్ పెయింటింగ్, సాంప్రదాయ చిత్రకళా అలంకరణలు, ఎల్ఇడి స్క్రీన్లు తదితర ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.22న సాయంత్రం 5.30 గంటల నుండి 8 గంటల వరకు అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 23న ఉదయం 7.35 గంటల నుండి 8.49 గంటల వరకు మిథున లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. అదే రోజు రాత్రి పెద్దశేష వాహనంపై స్వామివారు భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు.ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు నిర్వహించనున్న వాహనసేవలు భక్తి పారవశ్యాన్ని పంచనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా మే 27న గరుడవాహన సేవ, మే 30న రథోత్సవం బ్రహ్మోత్సవాలకు ఆకర్షణగా నిలవనున్నాయి..

## యువతరం సేవా సమితిచే రక్తదాన శిబిరం

**శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త**




శ్రీకాళహస్తిలోని పానగల్‌లోని నారాశ్రయుల ఆశ్రమంలో ఆది వారం యువతరంసేవా సమితిచే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వేసవి కాలం ఎండల తీవ్రతతో అనారోగ్యంతో బాధపడుతూ ఆసు పత్రిలో చేరి రక్తం అవసంమనే సమయానికి రక్తం అందుబాటులో లేక దొరకక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి దీన స్థితిలో ఒక్కొక్క సారి ప్రాణాలు కోల్పోతున్నారు.అలాంటి దుర్భర పరిస్థితి ఎదురుకాకుండా సేవయే పరమావధిగా భావిస్తూ యువతరం సేవా సమితి నిత్యం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారు.ఈ నేపధ్యంలో ఆదివారం పానగల్‌లోని యువతరం సేవా సమితి నిరాశ్రయుల ఆశ్రమంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి ముఖ్యఅతిదిగా వచ్చిన వన్‌టౌన్ ఎస్ఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినపుడు వెతుక్కోవటం కన్నా యువతరం సేవా సమితి చొరవ ఎంతో ప్రశంసనీయం అన్నారు. మనం రక్త దానం చేయటం వల్ల ఓ నిండు ప్రాణాన్ని కాపాడిన వారౌతామన్నారు. విశ్వభారతి పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా 48 రక్త దాన శిబిరాలను నిర్వహించిన యువతరం సేవా సమితి సేవా నిరతిని అభినందించారు.సేవా సమితి మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలను పొందాలని కోరారు.ప్రముఖ న్యాయవాది గుమ్మళ రాజేశ్వరరావు, బిజెపికి చెందిన గరికపాటి రమేష్‌బాబు, యువతరం సేవా సమితి సభ్యులు నిర్వాహకులు పాల్గొన్నారు.

# పట్టణంలో దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా


ఉపాధ్యాయ నగర్‌లో రోడ్డును ఆక్రమించిన దృశ్యం

వెంకటగిరి, మే 17 ప్రభాతవార్త: పట్టణంలోని కోట్లాది రూపాయలు చేసే ప్రభుత్వ భూములను కొందరు దర్జాగా కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తుంటే సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణవాసులు వాపోతున్నారు. చెరువులను కూడా వదలకుండా కబ్జా చేస్తున్నారు. పట్టణంలోని ఉపాధ్యాయనగర్‌లో 40 అడుగుల రోడ్డును కొందరు కబ్జా చేశారు. ఈ రోడ్డును బిట్లుగా చేసి బోగస్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ స్థలాలను అమ్మకానికి పెట్టినట్లు తెలిసింది. టీచర్స్ కాలనీలోనే ఉన్న చెవిరెడ్డిపల్లి చెరువు కలుసు పరంబోకు స్థలాన్ని కూడా కొందరు కబ్జా చేశారు. 98 సెంట్లు భూమి ఇక్కడ ఉంది. బోగస్పట్టాలతో వీటిని ఆక్రమించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నట్లు తెలిసింది. ఈ స్థలం దాదాపు 5 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. ఎన్జీవో కాలనీలో పబ్లిక్ పర్పస్ కోసం వదిలిన స్థలాన్ని కూడా కొందరు ఆక్రమించే బోగస్ రిజిస్ట్రేషన్ పత్రాలు చేసుకున్నారు. రిటైర్డ్ అయిన తహసిల్దారుల సంతకాలతో బోగస్ పట్టాలు సృష్టించే వీటిని ఆక్రమించారు. బొగ్గుల మెట్ట లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి బోగస్ పట్టాలు సృష్టించారు. ఈ స్థలాన్ని ఏకంగా కొందరు నాయకులు అంకణం 20 వేల రూపాయల లెక్కన విక్రయించి 80 లక్షల రూపాయల వరకు పేదలను మోసం చేసి సొమ్ము చేసుకున్నట్లు విమర్శలు వస్తున్నాయి. చెరువుల స్థలాలు కూడా ఆక్రమించి విక్రయాలు చేస్తున్నారు. పట్టణంలో ప్రభుత్వ స్థలం కనిపిస్తే దర్జాగా కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ వారు కూడా ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేశారు. పరిరక్షణ కమిటీ వారు ప్రభుత్వ స్థలాలను కాపాడమే లక్ష్యమని తెలిపారు. ఉన్నతాధికారులైన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# జాతరో... జాతర!

**-నేడు శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ అగ్నిగుండ ప్రవేశం -19న శ్రీ తిరుపతి గంగమ్మ శిరస్సు ఊరేగింపు-20న విశ్వరూప దర్శనం -జాతర సందడి.. కోలాహలంలో కుప్పం.. పకడ్బందీగా ఏర్పాట్లు**



కుప్పం, మే 17 ప్రభాతవార్త : ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీతిరుపతి గంగమ్మ జాతర కోలాహలంగా జరుగుతోంది. అసలైన జాతర సందడి సోమవారం నుంచి మొదలు కానుంది. సోమవారం శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ అమ్మవారి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం, పచ్చిగెరిగ ఊరేగింపు, బాణసంచా వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. అగ్నిగుండం ప్రాంతంలో పటిష్ట చర్యలను చేపట్టారు. ఆ ప్రాంతం చుట్టూ ఇనుప గ్రిల్స్‌ను కొత్తగా ఏర్పాటుచేశారు. 19న ఉదయం 5గంటలకు పాతపేట జలధిబావి వద్ద శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ అమ్మవారి శిరస్సుకు తెర తొలగించి శిరస్సు ఊరేగింపును చేపట్టనున్నారు. అమ్మవారు పట్టణంలో 24గంటల పాటు ఊరేగిన అనంతరం అమ్మవారిని ఆలయంకు తీసుకువస్తారు. 20వతేది ఉదయం నుంచే శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారి విశ్వరూప దర్శనం ఇవ్వనున్నారు.

**కుప్పంలో జాతర సందడి :**

కుప్పం పట్టణంలో వారం రోజులుగా జాతర సందడి నెలకొంది. ఓ పక్క అమ్మవారి ఉత్సవాలు, మరోపక్క సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనికితోడు పట్టణంలోని ఆర్ఆర్ సర్కిల్ వద్ద పిల్లలకు వినోదం కోసం జాయింట్ వీల్స్, రంగుల రాటా న్లు ఏర్పాటవుతున్నాయి. వీటికితోడు వివిధ రకాల దుకాణాలను సైతం వ్యాపారులు ఏర్పాటుచేస్తున్నారు. ఇదిలా ఉండగా జాతరకు ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలనుంచి వచ్చే వేలాది మంది భక్తుల సౌకర్యార్థ ం సిఎం ఆదేశాలతో ప్రభుత్వవిప్, కడపిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ పి.డి. వికాస్ మర్మత్, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు సూచనలతో అధికార యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ సైతం జాతర ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులకు తగు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. భక్తుల కోసం ఇప్పటికే పట్టణంలో ఐదు చోట్ల వాహనాల పార్కింగ్‌ను డిఎస్పీ పార్థసారథి ఏర్పాటుచేశారు.

**19న సిఎం చంద్రబాబు కుప్పం రాక:**

సిఎం చంద్రబాబు నాయుడు ఈనెల 19న సాయంత్రం కుప్పం చేరుకుంటారని తెలిసింది. ఆరోజు నెల్లూరు జిల్లాలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం సాయంత్రం 4.30గంటల ప్రాంతంలో శాంతిపురం మండలం తుమ్మిశి వద్దగల హెలిప్యాడ్‌కు హెలికాప్టర్‌లో చేరుకుంటారు. అక్కడనుంచి శివపురం వద్ద ఉన్న తమ స్వగృహంకు చేరుకుని బస చేయనున్నారని సమాచారం. 20వతేది ఉదయం స్థానిక కార్యక్రమాలు, కుప ్పంలో శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారిని సిఎం దంపతులు దర్శించుకుంటారు. మధ్యాహ్నం 2.45గంటలకు తుమ్మిశి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని హెలికాప ్టర్‌లో బెంగళూరుకు చేరుకుని, అక్కడ జరిగే ఆర్ట్ ఆఫ్ లివింగ్ కేంద్రంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని సమాచారం. పూర్తి అధికారిక సమాచారం వెల్లడి కావాల్సి ఉంది.

# అత్యవసరం అయితేనే ఫిర్యాదుదారులు కలెక్టరేట్‌కు రావాలి : కలెక్టర్



తిరుపతి కలెక్టరేట్, మే 17 ప్రభాతవార్త: జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదివారం పేర్కొన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాల్లో పిజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల కార్యాలయంలో తహశీల్దారులు, ఎంపీడీవోలు, ఇతర మండల అధికారులు, ఆర్డీవో కార్యాల యాల్లో రెవిన్యూ డివిజనల్ అధికారి, ఇతర డివిజనల్ అధికారులు పాల్గొని వినతలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలకు సంబంధించి ప్రజలు తమ అర్జీలను మండల కార్యాలయాలు లేక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో తమ వినతులను సమర్పించవచ్చని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా అత్యవసరమైతే తప్ప అర్జీదారులు వినతులు సమర్పించడానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా కలెక్టరేట్‌కు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షి ంచడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన రశీదును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**అండర్ 16 క్రికెట్ సెలెక్షన్స్‌లో పాల్గొన్న...**

# 175 మంది క్రీడాకారులు

**- బౌలింగ్ టాలెంట్ హంట్‌ను సద్వినియోగం చేసుకోండి - ఎసిఏ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ - ప్రాబబుల్స్ టీముల ద్వారా క్రీడాకారులకు మరింత అవకాశం - సిడిసిఏ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసమూర్తి, సతీష్ యాదవ్**





తిరుపతి క్రీడ, మే 17 ప్రభాత వార్త: చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి మంగళం రోడ్‌లోని సిడిసిఎ క్రికెట్ నెట్స్ లో నిర్వహించిన అండర్ 16 క్రికెట్ సెలక్షన్స్‌లో 175 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సెలక్షన్స్‌కు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కార్యదర్శి సతీష్ యాదవ్, సంయుక్త కార్యదర్శి హరిప్రసాద్, ఈసీ మెంబర్ సత్య శ్రీనివాస్ తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ సెలక్షన్స్ కు విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్ కుమార్, రెడ్డి గిరేష్ సెలెక్టర్లుగా, చిన్నబాబు, అనిత, అంజి కోచులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా క్రికెట్ విజయ్ మాట్లాడుతూ త్వరలో ఫాస్ట్ బౌలర్‌కు మరింత గొప్ప అవకాశం అందించేందుకు బౌలింగ్ టాలెంట్ హంట్‌ను నిర్వహించను న్నామన్నారు. అండర్ 19 నుంచి అండర్ 25 కు ఎసిఏ ఆధ్వర్యంలో అదేవిధంగా అండర్ 16 టు అండర్ 19 కు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుం దన్నారు. ఈ బౌలింగ్ టాలెంట్ హంట్‌లో ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి మరింత గొప్పక రాణించేందుకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం సిడిసిఏ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లా క్రికెట్ క్రీడాకారులకు గొప్ప అవకాశాలు కల్పించి ఉన్నత స్థాయి క్రీడాకారులుగా తయారు చేయడమే లక్ష్యంగా సిడిసిఏ పని చేస్తున్నదని తెలిపారు. అందులో భాగంగా నేడు సెలక్షన్స్‌లో పాల్గొన్న క్రీడాకారుల ద్వారా ప్రాబబుల్స్ టీంలు ఏర్పాటు చేసి, వారికి ఎక్కువ మ్యాచ్‌లు నిర్వహించి వారి టాలెంట్ ను నిరూపించుకునే అవకాశం కల్పించనున్నామని తెలిపారు. ఈ సారి మ్యాచులు టర్ఫ్ పిచ్‌లపై నిర్వహించడం వలన వారికి మరింత అనుభవం కూడా వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రాబబుల్స్‌కు సెలెక్ట్ అయిన క్రీడాకారులు వారి ప్రతిభను చాటుకుని జిల్లా టీంకు ఎంపిక కావాలని ఆశిస్తున్నామన్నారు. సెలెక్ట్ కాని క్రీడాకారులు మరింత ప్రాక్టీస్ చేసి నెక్స్ట్ సెలక్షన్స్ లో వారి ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఫైనల్ ప్రాబబుల్స్ అనంతరం ఎంపికైన టీం వాయల్పాడులో జూన్ 14 నుంచి జరిగే అంతర్ జిల్లా మ్యాచులలో పాల్గొంటుందని వారు తెలిపారు.

# హోమ్ మంత్రి వంగలపూడి అనితను కలిసిన ఎస్పీ



చిత్తూరు, మే 17 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దైవ దర్శనం నిమిత్తం ఆదివారం కాణిపాకం విచ్చేసిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అలాగే అడిషనల్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, చిత్తూరు డిఎస్పీ వెంకట నారాయణ, ఇతర పోలీసు అధికారులు హోంమంత్రి వంగలపూడి అనితను కలిసి స్వాగతం పలికారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుల బడిబాట కార్యక్రమం



వరదయ్యపాలెం, మే 17 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు నమోదు శాతాన్ని పెంచడం లక్ష్యంగా నిర్వహిస్తున్న బడి పిలుస్తోంది కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల కారేపాకం ఉపాధ్యాయ బృందం గత కొన్ని రోజులుగా ముమ్మరంగా పాల్గొంటున్నారు. ఉన్నత పాఠశాల పరిధిలోగల కారిపాకం, బిఎస్ పేట, అండగుండాల, పులి వెల్లం, విట్టయ్యపాలెం, చేనిగుంటగా గ్రామాలలో ప్రైవేటు పాఠశాలకు వెళుతున్న పిల్లలు తల్లిదండ్రులను కలిసి, ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న సౌకర్యాలు గురించి తల్లిదండ్రులకి వివరించడం జరిగింది. ఉపాధ్యాయుల నిరంతర కృషిలో భాగంగా పెద్ద ఎత్తున ప్రైవేట్ పాఠశాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేర్చారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి!

వి.కోట, మే 17 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వి.కోట మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప (66) వి.కోట నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఎదురుగా వేగంగా వచ్చిన టెంపో ఢీ కొట్టింది. పలమనేరుకుప్పం జాతీయ రహదారిలోని కొమ్మరమడుగు మలుపు వద్ద ఘటన చోటుచేసుకోగా ప్రమాద స్థలంలోనే నారాయణప్ప మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అశ్వవాహనంపై శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ ఊరేగింపు



కుప్పం, మే 17 ప్రభాతవార్త : కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ జాతరలో భాగంగా ఆదివారం రాత్రి శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ అమ్మవారిని అశ్వవాహనంపై ఊరేగించారు. అమ్మవారిని విశేషంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి రెండు అశ్వవాహనాలపై ఊరేగింపు నిర్వహించారు. మహిళలు, భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, కమిటీ సభ్యులు, అర్చకులు సోమశేఖరశాస్త్రి, పూజారి షణ్ముగం, పూజారుల బృందం పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

**- ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్**


తారు రోడ్డుని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

విజయపురం, మే 17 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కోసలనగరం నుంచి మిట్టూరు వరకు కోటి 50 లక్షల రూపాయల ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టిన తారు రోడ్డు, సిమెంటు రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు, ప్రజా సంక్షేమం, పరిశ్రమల స్థాపన విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లు కృషి ప్రశంసనీయమన్నారు. మండలంలో ఇంకా అవసరమైన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, ఎంపీపీ లక్ష్మీపతిరాజు, నగరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రాజమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు బాబుయాదవ్, మాజీ మండల అధ్యక్షుడు బాల సుబ్రహ్మణ్యంరాజు, దశరథరాజు, పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు, ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి, పీఆర్‌డీఈ వీరభద్రం, స్థానిక నాయకులు వేణుగోపాల్ నాయుడు, బాబునాయుడు, సుధాకర్‌రాజు, సమరసింహారెడ్డి, డి.సుబ్రహ్మణ్యం, హరికృష్ణ, చిన్నప్పరాజు, ఎన్.శేఖర్, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# శరవేగంగా... వరదరాజస్వామి ఆలయ నిర్మాణ పనులు

**మరో రెండు నెలల్లో శ్లాబ్**


ఆలయానికి ద్వారబంధం ఏర్పాటు చేసిన దృశ్యం

శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని ప్రసన్న వరదరాజ స్వామి ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. వైకాపా పాలనలో సుమారు రూ.6కోట్లతో చేపట్టిన పనులకు ఎన్నో అవరోధాలు, అటంకాలు,ఇబ్బందులతో ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒరెండేళ్ళలో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. యుద్ధ ప్రాతి పదికపై పూర్తి చేయాలని ఆదేశించారు. అయితే కూలీల సమస్యలతో పనులు నత్తనడకన నడుస్తున్నాయి. రాయి, నిధులున్నా కార్మికుల సమస్యతో పనుల్లో మందగొడిగా సాగాయి. ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికపై పనులు సాగుతున్నాయి.మరో రెండు నెలల్లో శ్లాబ్ వేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

**ద్వారబంధం ఏర్పాటు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం నిర్మాణంలో భాగంగా ద్వారబంధాలను ప్రతిష్ఠించారు. నిర్మాణంలో ప్రధాన భాగమైన ప్రధాన ద్వారం స్వామి గర్భగుడి ద్వారాలను ఏర్పాటు చేసారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యుల సూచనలతో సుమూహూర్తంలో ద్వారబంధాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పనులను పరిశీలించిన ఆలయ ఇఇ శ్రీనివాసరాజు కార్మికులు, కాంట్రాక్టర్‌తో మరో 45రోజుల్లో శ్లాబ్ వేయాలని ఈ నేపథ్యంలో పనులు ముందుకు సాగాలని సూచించారు.ఈ ఆలయ నిర్మాణానికి సంబం ధించి కుప్పం నుంచి ప్రత్యేకంగా రాతిని తెప్పించారు. మొత్తం 18 లేయర్ల పనుల్లో ద్వారబంధంతో 13లేయర్ల పనులు పూర్తి అయినట్లు తెలిసింది.దాంతో ఇక ఐదు లేయర్ల పనులు చేయాల్సి ఉంది ఇదే కీలకం. ఇప్పటికే ఆలయానికి ఓ రూపు ఏర్పడింది.సుమారు ఐదేళ్ళుగా ఈ ఆలయ నిర్మాణం సాగుతుంది. మరో ఆరు నెలలు అయితే తప్ప పూర్తి కాదు. పట్టణ నడిబొడ్డులోని వైష్ణవ ఆలయం ఇది ఒక్కటే. ఇక్కడ పనులను చక చకా సాగించి పూర్తి చేయుటకు దేవస్థానం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఎట్టకేలకు ద్వారబంధం పనులు పూర్తి అయ్యాయి.

# సూళ్ళూరుపేట డివిజన్

## గ్రంథాలయంలో చిత్రలేఖన శిక్షణ



సూళ్లూరుపేట, మే 17 ప్రభాతవార్త : విద్యార్థులలో దాగి ఉన్న కళాత్మక నైపుణ్యాలను, సృజనాత్మక ఆలోచనలను వెలికి తీసేందుకు స్థానిక శాఖా గ్రంథాలయంలో చిత్రలేఖన శిక్షణ కార్యక్రమం ఆదివారం గ్రంథాలయ అధికారి ఎన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు అక్షరాలతో పాటు రంగుల ద్వారా కూడా తమ భావాలను వ్యక్తపరిచేలా ఈ ప్రత్యేక శిబిరాన్ని ఉచితంగా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు పెన్సిల్ స్కెచింగ్, లైన్ డ్రాయింగ్, షేడింగ్, రంగుల కలయిక వంటి ప్రాథమిక అంశాలపై నైపుణ్యం కలిగిన అంశాలపై విద్యార్థులు డ్రాయింగ్ వేయడం జరిగిందని, ప్రకృతి పర్యావరణం, స్వచ్ఛ భారత్, నీటి పొదుపు,గ్రంథాలయాల ప్రాముఖ్యత వంటి విభిన్న సామాజిక అంశాలపై చిత్రాలు గీయడం జరిగిందని తెలిపారు. చిత్రలేఖనం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెరుగుతుందని, స్మార్ట్‌ఫోన్‌లకు దూరంగా ఉండి ఇలాంటి లలిత కళల్లో పాల్గొనడం వారి మేధోవికాసానికి ఎంతో తోడ్పడుతుందని గ్రంథాలయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిడిసియల్ వంకా శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ ముందుస్తు జన్మదిన వేడుకలు



సూళ్లూరుపేట, మే 17 ప్రభాతవార్త: జూనియర్ ఎన్టీఆర్ 43వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో భారీ రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాళ్ హాజరై రక్తదాతలను అభినందించి మోమెంటోలు అందజేశారు. సూళ్లూరుపేట పట్టణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు కట్టబోయిన వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని సుమారు 254 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. నందమూరి తారక్ ఫౌండేషన్‌కు చెందిన వ్యవస్థాపక అధ్యక్షులు యెక్కల సాంబశివరావు, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు మంగానెల్లూరు సుధాకర్, అధ్యక్షులు సూరిశెట్టి గోపి కృష్ణ, మధనంబేటి శంకర్, ప్రెసిడెంట్ నెల్లూరు వినోద్, తెలుగుదేశం పార్టీ నాయిబ్రహ్మణ సాధికార సమితి అధ్యక్షులు రేబురు హరీష్ నాని, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు తేజా యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్రబోతు ప్రశాంత్, కోవి మహిధర్ నాయుడు పాల్గొన్నారు.

## 19న శ్రీశ్రీశ్రీ చతుర్భుజ మహాలక్ష్మి బ్రహ్మోత్సవాలు

వాకాడు, మే 17 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వాకాడు పంచాయతీ పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీశ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారికి వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త మాజీ ఏఎంసి చైర్ పర్సన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాపారెడ్డి మనోజ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం. సునీల్ కుమార్, సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ, వెంకటగిరి నియోజకవర్గ సమయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, రాజకీయ ప్రముఖులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు వచ్చి అమ్మవారి దర్శనం చేసుకోవాలని మనోజ్ కుమార్‌రెడ్డి కోరారు.

## 36వార్డుల ఏర్పాటుతో ముసాయిదా నోటిఫికేషన్

వెంకటగిరి, మే 17 ప్రభాతవార్త: మున్సిపాలిటీలో 36 వార్డులు ఏర్పాటుకు మూసాయి దాని నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఈగ కిరణ్ తెలిపారు. నోటిఫికేషన్ వివరాలను పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయం వద్ద నోటీసు బోర్డులలో ఉంచినట్లు తెలిపారు. అభ్యంతరాలు, సూచనలు సలహాలు ఏమైనా ఉంటే ఈ నెల 24వ తేదీ లోపల లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కోరారు.

## నవజీవన్ ఆధ్వర్యంలో క్యాండిల్ లైట్స్ ర్యాలీ



నాయుడుపేట, మే 17 ప్రభాతవార్త : ఏపి శాక్స్ వారి సూచనలతో తిరుపతి జిల్లా దిశా వారి సహ కారంతో నాయుడుపేట నవజీవన్ ఆర్గనైజేషన్ సిసిపియు ప్రాజెక్టు వారు ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా పట్టణంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ హెచ్ఐవి వ్యతిరేక నినాదాలతో సాగింది. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ కె.బాలాజి మాట్లాడుతూ అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా హెచ్.ఐ.వి బాధితులకు సంఘీభావం తెలిపేందుకు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ ఆర్గనైజేషన్ సిబ్బంది కవిత, శ్రీలత, మంజుల, శ్రావణి, నందిని, సాయి లక్ష్మి, ఐశ్వర్య, ముని కుమారి, పిఇలు ఆదిలక్ష్మి, భారతి, అప్సాన, మహేశ్వరి పలువురు మహిళలు పాల్గొన్నారు.

## జాబ్ మేళా పోస్టర్స్‌ను ఆవిష్కరించిన విజయశ్రీ



నాయుడుపేట, మే 17 ప్రభాతవార్త: నియోజక వర్గం శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపి, మాజీ టిడిపి ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం వారి చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్స్ ఆదివారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయి మెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో శాసన సభ్యురాలు ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేది బుధవారం ఉదయం 8 గంటల నుంచి 14 బహుళ జాతీయ కంపెనీలలో 870 ఉద్యోగాల కొరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నాయుడుపేట, డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళా నిర్వహించబడునని ఈ సందర్భంగా తెలియజేశారు. నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు జరుగునని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఐదవ తరగతిపైన పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు రిజిస్ట్రేషన్ లింక్‌లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్ల 9121646661, 9988853335లను సంప్రదించగలరని తెలిపారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



నాయుడుపేట, మే 17 ప్రభాతవార్త: నియోజక వర్గంలో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొంది ంచేందుకు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన సూళ్లూరుపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా ముగిశాయి. నాయుడుపేట ఏఎల్‌సిఎం గ్రౌండ్‌లో జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులతో పాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి, నాయుడుపేట ఏఎంసి ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, సూళ్లూరుపేట ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, కురుగొండ పిఎసిఎస్ ఛైర్పర్సన్ డా.దారా అంకయ్యలు విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం సూళ్లూరుపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో అద్భుత విజయాన్ని సాధించి, విజేతగా (విన్నర్) నిలిచిన నాయుడుపేట టౌన్ జట్టుకు 50,000 రూపాయిలు నగదు బహుమతితో పాటు ప్రతిష్టాత్మకమైన ఎస్‌పిఎల్ విజేత ట్రోఫీని అందజేశారు. అలాగే రన్నరప్‌గా నిలిచి గట్టి పోటీనిచ్చిన సూళ్లూరుపేట టౌన్ జట్టుకు 25,000 రూపాయిలు నగదు బహుమతిని అందజేసి క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.




శతావధాని భరత్ శర్మ కలియుగ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో మరెన్నో జన్మదినాలు సంపూర్ణ ఆరోగ్యంగా జరుపుకోవాలని కోరుతూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారిలో రాయలసీమ రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి కేఎన్ రాజ సభ్యులు మల్లారపు రవిప్రసాద్ తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి బ్రహ్మానందం లోక ప్రభాకర్ నాయుడు పురోహితుడు సురేష్ కొట్టే సుబ్రమణ్యం రెడ్డి తదితరులు ఉన్నారు **- ప్రభాతవార్త, తిరుపతి**